www.asthram.com

# సామాన్యుడి అస్త్రం

తెలుగు దినపత్రిక

శనివారం
23 ఆగస్టు 2025

సంగారెడ్డి సంచిక : 1 సంపుటి : 2 పేజీలు : 8 వెల : రూ. 5/-

## శ్రీజీ షిప్పింగ్ గ్లోబల్ ఐపీఓకు భారీ స్పందన

జామ్‌నగర్‌కు చెందిన శ్రీజీ గ్రూప్‌కు అనుబంధ సంస్థ శ్రీజీ షిప్పింగ్ గ్లోబల్ లిమిటెడ్ ఐపీఓకు భారీ స్పందన వచ్చింది. రూ.410.71 కోట్ల విలువైన ఈ పబ్లిక్ ఆఫరింగ్ ఆగస్టు 19న ప్రారంభమై ఆగస్టు 21న ముగిసింది. ఈ ఇష్యూ పూర్తిగా ఫ్రెష్ ఇష్యూ రూపంలో ఉండగా, ఒక్కో షేరు ధరను రూ.240 నుంచి రూ.242 మధ్యగా నిర్ణయించారు. లాట్ సైజ్ 58 షేర్లుగా ఉండటంతో, ఒక రిటైల్ ఇన్వెస్టర్ కనీసం రూ.14,616 పెట్టుబడి పెట్టాల్సి వచ్చింది. ఎన్ఎస్ఈ డేటా ప్రకారం, 1.14 కోట్ల షేర్లకు గాను 21.17 కోట్ల షేర్లకు బిడ్లు వచ్చాయి.




## వామపక్ష దిగ్గజం సురవరం అస్తమయం

- కమ్యూనిస్టు యోధుడు సురవరం సుధాకర్ రెడ్డి కన్నుమూత
- హైదరాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ అస్తమయం
- సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా సుదీర్ఘ సేవలు
- నల్గొండ నుంచి రెండుసార్లు లోక్‌సభకు ఎన్నిక
- కార్మికులు, రైతుల పక్షాన ఎన్నో ఉద్యమాలు
- ఆయన మృతిపై పలువురు నేతల సంతాపం

# కొత్త సారథి ఎంపికలో జాప్యం?

- బీజేపీ జాతీయ అధ్యక్షుడి ఎంపికలో జాప్యం.. కారణం ఇదే!
- బీహార్ ఎన్నికలపై దృష్టి సారించిన హైకమాండ్
- ఉప రాష్ట్రపతి ఎన్నికలు కూడా మరో కారణం



హైదరాబాద్

బీజేపీలో నాయకత్వ మార్పునకు రంగం సిద్ధమవుతోంది. బీహార్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ వెలువడటానికి ముందే పార్టీకి కొత్త జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకునే ప్రక్రియను వేగవంతం చేసినట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. కొత్త సారథి నేతృత్వంలోనే బీహార్ ఎన్నికలను ఎదుర్కోవాలని పార్టీ భావిస్తున్నా, కొన్ని కీలక కారణాల వల్ల ఈ ఎంపిక ప్రక్రియ ఆలస్యమవుతోంది. కొత్త అధ్యక్షుడి ఎంపిక కోసం బీజేపీ... దాని భావజాల మార్గదర్శి అయిన ఆర్ఎస్ఎస్ అగ్ర నాయకత్వం విస్తృత స్థాయిలో సంప్రదింపులు జరుపుతోంది. పార్టీ మాజీ అధ్యక్షులు, సీనియర్ కేంద్ర మంత్రులు, రాజ్యాంగ పదవులు నిర్వహించిన అనుభవం ఉన్న సుమారు 100 మంది కీలక నేతల నుంచి అభిప్రాయాలు సేకరిస్తున్నట్లు సమాచారం. అధ్యక్షుడి ఎంపిక ఆలస్యమవడానికి పలు కారణాలు - మిగతా 7లో



క్రీడా కార్యక్రమాల్లో అన్ని వర్గాలను

## భాగస్వామ్యం చేయాలి

- జాతీయ క్రీడ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి
- సమాజానికి చేరువయ్యే విధంగా వివిధ కార్యక్రమాల ద్వారా విస్తృత ప్రచారం చేయాలి
- క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి

# ఆరోగ్యశ్రీ సేవలు బంద్

## 1000 కోట్లకు పైగా బిల్లులు పెండింగ్

- రాష్ట్రంలోని దవాఖానల్లో ఈ నెలాఖరు నుంచి ఆరోగ్య శ్రీ సేవలు నిలిచిపోనున్నాయి
- గత ఏడాది కాలంగా బిల్లులు చెల్లించపోవడంతో రూ.1000 కోట్లకు పైగా బకాయిలు పేరుకుపోయాయి.
- రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ పథకం కింద 471 ప్రైవేటు హాస్పిటల్స్ ఉన్నాయి
- వీటన్నిటికీ కలిపి ప్రభుత్వం సుమారు రూ.1000 కోట్లకు పైగా బకాయిలు చెల్లించాలి
- పది రోజుల్లో బకాయిలు చెల్లించడంతో పాటు వైద్య సేవలకు నిర్ణయించిన ధరలను ప్రభుత్వం పునఃసమీక్షించాలి
- తెలంగాణ ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్ (తన్హా) వెల్లడి

హైదరాబాద్

రాష్ట్రంలోని దవాఖానల్లో ఈ నెలాఖరు నుంచి ఆరోగ్య శ్రీ సేవలు నిలిచిపోనున్నాయి. గత ఏడాది కాలంగా బిల్లులు చెల్లించపోవడంతో రూ.1000 కోట్లకు పైగా బకాయిలు పేరుకుపోయాయి. పది రోజుల్లో బకాయిలు చెల్లించడంతో పాటు వైద్య సేవలకు నిర్ణయించిన ధరలను ప్రభుత్వం పునఃసమీక్షించకపోతే ఈ నెల 31 అర్ధరాత్రి నుంచి ఆరోగ్య శ్రీ సేవలను నిలిపివేయాలని నిర్ణయించినట్లు తెలంగాణ ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్ (తన్హా) వెల్లడించింది. ప్రభుత్వం గత జనవరిలో ఇచ్చిన హామీల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో ఈమేరకు నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. ఇప్పటికే - మిగతా 7లో




## ఇస్రో మరో సంచలనం..

- భారత సొంత స్పేస్ స్టేషన్ నమూనాను ఆవిష్కరించిన ఇస్రో
- ఢిల్లీలో జాతీయ అంతరిక్ష దినోత్సవంలో ప్రదర్శన
- 2028 నాటికి తొలి మాడ్యూల్‌ను ప్రయోగించాలని లక్ష్యం
- 2035 నాటికి ఐదు మాడ్యూళ్లతో పూర్తిస్థాయి కేంద్రం ఏర్పాటు
- అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం, చైనా తియాంగాంగ్ తర్వాత ఇది మూడోది
- పూర్తిగా స్వదేశీ టెక్నాలజీతో స్పేస్ స్టేషన్ నిర్మాణం

## ఈ నెల 25న తెలంగాణ మంత్రివర్గ సమావేశం

- స్థానిక సంస్థల ఎన్నికలపై నిర్ణయం!!
- పంచాయతీ ఎన్నికల కోసం సెప్టెంబర్ 30 గడువు విధించిన హైకోర్టు
- ఎన్నికల్లో రిజర్వేషన్లు, ఎన్నికలపై మంత్రివర్గం నిర్ణయం తీసుకునే అవకాశం
- రిజర్వేషన్లు రాష్ట్రపతి వద్ద తేలకపోతే పార్టీ పరంగా బీసీలకు 42 శాతం ఇచ్చే అవకాశం



హైదరాబాద్

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రభుత్వం త్వరలో నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఈ నెల 25న సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన తెలంగాణ మంత్రివర్గ సమావేశం జరగనుంది. పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి హైకోర్టు విధించిన గడువు సెప్టెంబర్ 30తో ముగియనున్న నేపథ్యంలో ఈ మంత్రివర్గ సమావేశానికి ప్రాధాన్యత ఏర్పడింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు, ఎన్నికల నిర్వహణపై మంత్రివర్గం నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఈ శనివారం జరగనున్న టీపీసీసీ - మిగతా 7లో



## చోద్యం చూస్తున్నారా?

- 'బీహార్ ఓట్ల తొలగింపు'లో రాజకీయ పార్టీలపై సుప్రీం కోర్టు ఆగ్రహం
- ప్రజల హక్కులను కాపాడే బాధ్యత రాజకీయ పార్టీలదే
- కానీ ప్రతిస్పందించడంలో వాళ్లు విఫలమయ్యారు

## 'స్థానిక' ఎన్నికలకు ఎలా వెళ్లాలి?


- నేటి అధికార కాంగ్రెస్ పార్టీ కీలక భేటీలో నిర్ణయం
- పార్టీపరంగా 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించి.. ముందుకెళ్లడంపైనా చర్చ
- జూబ్లీహిల్స్ ఉపఎన్నిక, ఓటు చోరీ, యూరియా అంశాలపై కూడా...
- మరోమారు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరే అవకాశం
- రాజకీయ వ్యవహారాల కమిటీతో పాటు పీసీసీ సలహా కమిటీ సమావేశం కూడా

హైదరాబాద్

అధికార కాంగ్రెస్ పార్టీ శనివారం కీలక భేటీ నిర్వహించనుంది. స్థానిక ఎన్నికల అంశంలో నిర్ణయం తీసుకునేందుకు వీలుగా టీపీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీతో పాటు సలహాకమిటీ సమావేశాన్ని కూడా సంయుక్తంగా నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. - మిగతా 7లో

ఇది కదా నాయకత్వం అంటే..

## ఇది కదా ముందు చూపు అంటే..!!



- ఎరువుల కోసం రైతులు రోడ్డెక్కి ధర్నాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది
- ఒక్క యూరియా బస్తా కోసం వ్యవసాయ సహకార సంఘాల కార్యాలయాల వద్ద బారులు తీరుతున్నారు
- నాడు సీఎం కేసీఆర్ సారథ్యంలో.. యూరియాను ట్రైంకు తెప్పించడానికి ముందస్తుగా ఎన్నో ప్రణాళికలు చేసేవారు.



అవినీతికి వ్యతిరేకంగా

## ఎన్డీఏ ప్రభుత్వం చట్టం తయారు

- ఆ చట్ట పరిధిలోకి ప్రధానమంత్రి కూడా వస్తారు
- ప్రభుత్వ ఉద్యోగిని 50 గంటల పాటు జైలులో వేస్తే..ఉద్యోగాన్ని కోల్పోతున్నాడు
- కానీ సీఎం, మంత్రులు.. జైలులోనే ఉంటూ ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారు.
- ప్రదాన మంత్రి నరేంద్ర మోడీ

# ఇదిగో కేసీఆర్ ఆనవాళ్లు

**లికాలేశ్వరం అంటే కెసిఆర్**
**లికాలేశ్వరం అంటే రైతన్న**
**లికాలేశ్వరం అంటే తెలంగాణ**
**లికాలేశ్వరం అంటే తెలంగాణ రైతన్నల సంజీవని**
**లికాలేశ్వరం అంటే రైతన్న సమహారం**

**సామాన్యుడి అస్త్రం గజ్వేల్ :** కొండపోచమ్మ సాగర్ లోకి పరవళ్ళు తొక్కుతున్న గోదావరి జలాలను చూసి సంతోషం వ్యక్తం చేసిన గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి మరియు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు అబద్దాల పునాదుల మీద ఏర్పడిన కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని 420 హామీలను తుంగలోకి తొక్కి పరిపాలన చేతకాక గత రెండు సంవత్సరాలుగా పూటకో మాటతో డైవర్షన్ రాజకీయాలు చేస్తూ రాజకీయ లబ్ధి పొందుతూ కాలయాపన చేస్తూ పబ్బం గడుపుతున్న రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం పై వంటేరు ప్రతాప్ రెడ్డి నిప్పులు చెరిగారు గత రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఏ మీటింగ్ పెట్టిన, ఏ సభ పెట్టిన కాళేశ్వరం కూలిపోయిందని తెలంగాణ సాధించిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పై మాజీ మంత్రివర్యులు హరీష్ రావు పై కేటీఆర్ పై అభండాలు వేస్తూ అసత్యాలు ప్రచారాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి చేశారని తెలిపారు కానీ నేడు తెలంగాణ రాష్ట్ర ప్రజల కళ్ళ ముందు కాళేశ్వరం నుండి 7 బాహుబలి మోటార్ల ద్వారా గోదావరి జలాలు రంగనాయక సాగర్ మల్లన్న సాగర్ కొండపోచమ్మ సాగర్ లోకి పరవాళ్ళు తొక్కుతున్నాయని తెలిపారు కాళేశ్వరం సజీవంగా ఉందని తెలిపారు కాంగ్రెస్ కాళేశ్వరం ప్రాజెక్ట్ కాంగ్రెస్ మంత్రులు సందర్శించాలన్నారు ప్రభుత్వానికి కండ్లు ఉంటే నేడు కాళేశ్వరం నుండి ఎత్తిపోస్తున్న బాహుబలి మోటార్ల వద్దకు మల్లన్న సాగర్ వద్దకు కొండపోచమ్మ సాగర్, రంగనాయక సాగర్, అన్నపూర్ణ మిడ్ మార్నింగ్ ఎల్లంపల్లి, వద్దకు వచ్చి చూడాలని కాంగ్రెస్ ముఖ్యమంత్రిని మంత్రులను తెలిపారు కళ్ళులేని కబోదుల్లాగా కాంగ్రెస్ ముఖ్యమంత్రి మంత్రులు మాట్లాడవద్దని హెచ్చరించారు దానికి నిదర్శనమే ఈరోజు కొండపోచమ్మ సాగర్ లో నీటి ప్రవాహం చూస్తుంటే ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు మల్లన్న సాగర్ రిజర్వాయర్ కెపాసిటీ 50 టీఎంసీలు,కొండపోచమ్మ సాగర్ రిజర్వాయర్ కెపాసిటీ 15 రిజర్వాయర్లు ఉంటే కేవలం మొక్క పంపును స్టార్ట్ చేయడం ఎంతవరకు సమంజసమని తెలిపారు



గోదావరి నీళ్లు సముద్రంలో వృధాగా పోతూ ఉంటే 6 పంపులు స్టార్ట్ చేయాల్సింది పోయి ఒక్క పంపును స్టార్ట్ చేయడం దారుణం అన్నారు వెంటనే మల్లన్న సాగర్ కొండపోచమ్మ సాగర్ రిజర్వాయర్లను నింపి ఇక్కడి నుండి హల్దీ వాగు కూడవెల్లి వాగు సంగారెడ్డి కెనాల్ రామాయంపేట కెనాల్ జగదేవ్పూర్ కెనాల్ లోకి గోదావరి జలాలను వదిలి వాగుల గుండా ఉన్న లక్షలాది ఎకరాలకు రైతులకు వెంటనే సాగునీరు అందించాలని వంటేరు ప్రతాప్ రెడ్డి డిమాండ్ చేశారు హరీష్ రావు గారు కాంగ్రెస్ ప్రభుత్వ మెడలు వంచితే వార్నింగ్ లు ఇస్తే తప్ప కనువిప్పి కలిగి రైతులు ఎక్కడ మంత్రులను ముఖ్యమంత్రిని అడ్డుకుంటారని తెలుసుకొని రిజర్వాయర్లకు సాగునీరును ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వదిలిందన్నారు ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులపై రైతు సమస్యలపై చిత్తశుద్ధి లేదన్నారు కాళేశ్వరం ప్రాజెక్ట్ కూలిపోతే కాళేశ్వరం ప్రాజెక్టులో పిల్లర్లు కుంగిపోతే ఈ నీళ్లు ఎక్కడి నుండి వస్తున్నాయో కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు గతంలోని కేసీఆర్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టుపై 90 వేల కోట్లు ఖర్చుపెడితే ఈరోజు 10 లక్షల కోట్ల ఆస్తి అయిందని తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నేటి వరకు రెండు లక్షల ఇరవై వేల కోట్ల అప్పు చేశారన్నారు మరి రెండు లక్షల ఇరవై వేల కోట్లు ఏ ప్రాజెక్టు కట్టారో ,ఏ స్కీంకు పెట్టారో,ఏ పథకానికి అమలు చేశారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు 2,20,000 కోట్ల రూపాయలు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఉపయోగపడే విధంగా ఒక్కటి కూడా చేయలేదని కాంగ్రెస్ ప్రభుత్వంపై రేవంత్ రెడ్డి పై మండిపడ్డారు కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి తమ యొక్క సమర్థతను కప్పిపుచ్చుకోవడానికి రోజుకో డ్రామా చేస్తున్నారని తెలిపారు బిజెపి నాయకులు నోరు విప్పితే అబద్ధాలే మాట్లాడుతున్నారని కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హొదా బిజెపి కల్పించలేదని కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కాళేశ్వరం నిర్మాణం కోసం ఒక్క రూపాయి నిధులను కూడా ఇవ్వకుండా తెలంగాణ రాష్ట్ర రైతాంగం పై కక్ష కట్టిందన్నారు కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం రాష్ట్రంలోని ఢిల్లీ గులాముల కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కటై తెలంగాణ రాష్ట్ర ప్రజల తెలంగాణ రైతుల యొక్క ఆర్థిక పరిస్థితిని దివాలా తీస్తూ తెలంగాణ సంపదను



దోచుకుంటున్నారని అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మారుస్తున్నారని మండిపడ్డారు కెసిఆర్ కుటుంబం జపం చేయనిదే బిజెపి కాంగ్రెస్ ప్రభుత్వాలకు నిద్ర పట్టదని తెలిపారు కాళేశ్వరం అంటే తెలంగాణ గుండె చప్పుడు, కాళేశ్వరం అంటే తెలంగాణ రైతన్న, కాళేశ్వరం అంటే తెలంగాణ భవిష్యత్తు, కాళేశ్వరం అంటే రైతుల ఆశల సమహారం అన్నారు అలాంటి కాళేశ్వరం ప్రాజెక్టును నిర్వీర్యం చేస్తే ఊరుకోబోమని అబద్ధాలు మాట్లాడితే రైతులతో మీ మెడలు వంచుతామని బిజెపి కాంగ్రెస్ ప్రభుత్వాలకు హెచ్చరించారు మీకు దమ్ము ధైర్యం ఉంటే ఇలాంటి మల్లన్న సాగర్లో 10 కట్టండి కొండపోచమ్మ సాగరులు 10 కట్టండి రంగం నాయక సాగర్ లాంటి ప్రాజెక్టులు 10 కట్టి రైతులకు సాగు నీరు అందించాలని డిమాండ్ చేశారు అది మీకు చేయడం చేతకాదు,కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టి రైతుల కళ్ళలో సంతోషం చూసిన కేసీఆర్ కుటుంబం పై నిందలు మోయడం మానుకోవాలని హెచ్చరించారు మీ అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వంలో కృష్ణానది ఆంధ్రాలో కలిసిపోతుంది ఇటు గోదావరి నది సముద్రంలో కలిసిపోతుంది తెలిపారు రైతులను రాజు చేసిన కేసీఆర్ గారికి తెలంగాణ రాష్ట్ర ప్రజలు తెలంగాణ రైతాంగం రుణపడి ఉంటారని తెలిపారు. నేడు మీ పాలనలో సాగునీరు అందించడం చేతకాదు కనీసం రైతులకు యూరియా అందించడంలో కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని రైతులు వ్యవసాయ కేంద్రాల చుట్టూ భార్యాపిల్లలతో పడిగాపులు కాస్తున్నారని రైతుల ఆవేదన ఈ కేంద్రాల రాష్ట్ర ప్రభుత్వాలకు పట్టవని అన్నారు స్థానిక సంస్థల ఎన్నికలు పెడితే కాంగ్రెస్ బిజెపి పార్టీలను ప్రజలు బొంద పెడతారని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కర్ణాకర్ రెడ్డి, ఎంపీపీ పాండుగౌడ్, వైస్ చైర్మన్ బాలరాజు, ఎంపీటీసీ ల ఫోరం ప్రెసిడెంట్ కృష్ణ యాదవ్, నాయకులు మ్యకల కనకయ్య,పత్తి బాబు,సంతోష్, మహేష్ గజ్వేల్ పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా, నాయకులు రైతులు తదితరులున్నారు

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



**సామాన్యుడి అస్త్రంజనగామ:** లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ మిలీనియం అధ్యక్షుడు బండ బిక్షపతి అధ్యక్షతన స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి జనగామ లోని బ్లడ్ బ్యాంకు నందు 7 యూనిట్ల రక్త దానం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన జోన్ చైర్మన్ లయన్ బైరు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఒక్క రక్తదానం ముగ్గురిని కాపాడుతుంది. రక్త దానం చేయడం వల్ల రక్త కణాలు పొందిన వ్యక్తికి ప్రయోజనం చేయకూరడమే కాకుండా దాత ఆరోగ్యం మెరుగుపడుతుంది దానం చేయడం వల్ల కేలరీలు బర్న్ అవుతాయి అలాగే కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గిస్తుంది. అన్నారు. ఇట్టి కార్యక్రమం సురారం దనిష్క పుట్టినరోజు సందర్భంగా సురారం రాజు వెర్రి వేణుగోపాల్ రెడ్డి. బబ్బూరి సంతోష్. గుండె సుమన్ రాజ్ దామోదర్ రెడ్డి కృష్ణారెడ్డి. రమేష్ తదితరులు రక్తదానం చేశారు. ఇట్టి కార్యక్రమంలో పూర్వ రీజియన్ చైర్మన్. ఏనుగు నర్సిరెడ్డి శ్రీరామ్ శ్రీనివాస్ డాక్టర్ మోర్తాల దివ్య మరియు సిబ్బంది పాలగొన్నారు.

## "రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందిన పాఠశాల"




**సామాన్యుడి అస్త్రం సిద్దిపేట :** సిద్దిపేట జిల్లా, వర్గల్ మండలం, తునికి ఖల్సా ప్రాథమిక పాఠశాల 2024- 25 సంవత్సరానికి రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందినందుకు విద్యార్థులను, ఉపాధ్యాయులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్యామ్ రాథోడ్ అభినందించారు. ఈ గుర్తింపు వచ్చిన సందర్భంగా ఎచ్ ఎం మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రాష్ట్ర విద్యాశాఖ (స్కేర్ట్ ) ప్రచూరించే ట్రైల్ బ్లేజర్స్ (ట్రయిల్ బ్లాజర్స్ )అనే పుస్తకంలో "ప్రొఫెషనల్ జర్నీ"అనే టైటిల్ తో 245,246,247,248, 249,250 పేజీలలో మా పాఠశాలకు చోటు దక్కడం మా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు గ్రామస్తులు సహకరించినందుకు అభినందనలు తెలిపారు.రాష్ట్రంలో అన్ని పాఠశాలల పనితీరును పరిశీలించి విద్యార్థులు అత్యుత్తమ ప్రగతి, ప్రతిభ ఉపాధ్యాయుల పనితీరు మరియు కమ్యూనిటీ ప్రోత్సాహాన్ని పరిశీలించి ఉపాధ్యాయులను మానసికంగా ప్రోత్సహించేతందుకు రాష్ట్రస్థాయిలో 51 పాఠశాలలను ఎంపిక చేయడం జరిగింది. ఈ ఎంపికలో పాఠశాల ఉపాధ్యాయురాలు శ్రీమతి వంగ మంజులారెడ్డి పాఠశాలలో బోధన, బోధనేతర కార్యక్రమాలు, విద్యార్థులను, తల్లిదండ్రులను ప్రోత్సహించిన తీరు మరియు ఆమె జిల్లా స్థాయిలో జిల్లా రిసోర్స్ పర్సన్ గా సిద్దిపేట జిల్లాకు సేవలందిస్తున్న విషయాలను ఈ పుస్తకంలో ప్రస్తావించారు. ఈ సందర్భంగా పాఠశాలలో మంజులా రెడ్డిని సత్కరించి, సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పులి రాజు, విమల, రుక్మిణి శ్రీనివాస్, జరీనా, ఫరాహా మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని విద్యార్థుల ధర్నా

సామాన్యుడి అస్త్రం జనగామ : స్కాలర్షిప్లు రాక అంధకారంలో విద్యార్థుల రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిని నియమించాలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పొదల లవకుమార్ దాసగాని సుమ రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న 8158 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ వద్ద ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్న రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రి నియమించకపోవడం సిగ్గుచేటు అన్నారు స్కాలర్షిప్లు రాక ప్రైవేట్ యజమాన్యాలు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. వడ్డీలు తెచ్చి మేము విద్యాసంస్థలు నడపలేమని పరీక్షలను బాయ్ కట్ చేస్తున్నారు ఇంకొక విద్యార్థులను పెండింగ్ ఫీజులను బలవంతంగా వసూలు చేస్తున్నారు అయినా ప్రభుత్వం స్పందించలేదు గత పాలకుల నిర్లక్ష్యం ను విమర్శించి వారు అధికారంలోకి వస్తే పథకం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొని వచ్చిందని ఈ పథకాన్ని మరింత పటిష్టమైన పథకంగా రూపొందించి బకాయిలు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం బకాయిలను విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేసింది ప్రస్తుతం రాష్ట్రంలో 13 లక్షల మంది విద్యార్థులు బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలంటే సర్టిఫికెట్స్ కోసం కాలేజీల చుట్టూ తిరుగుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు కొన్ని ప్రైవేట్ కళాశాలలైతే ముక్కుపిండి మరియు వసూలు చేస్తున్నారు ప్రభుత్వం తక్షణమే పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్ ఫీజు రీయంబర్స్మెంట్ విడుదల చేసి విద్యార్థులను ఆదుకోవాలని లేనియెడలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మామిడాల




రమేష్ యాకన్న రాథోడ్ జిల్లా సహాయ కార్యదర్శి బొమ్మిశెట్టి ఆర్య జిల్లా కమిటీ సభ్యులు మురళీకృష్ణ మనిత్ రాజ్ జగన్ అనిల్ స్నేహ మానస చందన ధన్వంతి నాయకులు వెంకటేష్, శశికాంత్ ,ఆర్మన్ జగదీష్, పవన్ శ్రీధర్ సాయి చరణ్, సాయి రామ్, దినేష్, జగదీష్ ,మాధవన్ తదితరులు పాల్గొన్నారు

## ధర్మపురి మాతాశిశు ఆస్పత్రి ఎప్పుడు తెరుచుకుంటుంది..




**సామాన్యుడి అస్త్రం ధర్మపురి :** ప్రజల ముక్కుసూటి ప్రశ్న కాంగ్రెస్ ప్రభుత్వానికి... ధర్మపురి పట్టణంలో గర్భిణీలు, శిశువులు వైద్యం కోసం దూరప్రాంతాలకు వెళ్ళాల్సిన ఇబ్బందులు దృష్టిలో ఉంచుకొని, గత ప్రభుత్వం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆధ్వర్యంలో 50 పడకల మాతాశిశు ఆస్పత్రి నిర్మాణం పూర్తి చేసుకొని 2023 అక్టోబర్ 3న రూ.8.50 కోట్లతో ప్రారంభించారు. 2023 డిసెంబర్ న కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది ఇంకో మూడు నెలల్లో రెండు సంవత్సరాలు పూర్తి అవుతుంది ఈ ఆస్పత్రి ఇంకా ప్రారంభం కాలేదు. కలెక్టర్ స్వయంగా రెండుసార్లు హాస్పత్రిని పరిశీలించి, పరికరాలు అమర్చాలని, సిబ్బందినీ నియామకాలు చేయాలని హెచ్చరించినా కూడా, కాంగ్రెస్ నాయకులు మాత్రం చీమ కుట్టినట్టూ పట్టించుకోవడం లేదు.దీంతో స్థానిక ప్రజల్లో ఆగ్రహం వెల్లువెత్తుతోంది. 1. "ప్రజల ప్రాణాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు ఆటలాడుతోంది. 2. హాస్పత్రి నడిపేందుకు అవసరమైన సిబ్బందిని ఎందుకు నియమించడం లేదు..3. మాతా శిశు ఆస్పత్రి నడపేది ఉందా లేదా..?" అని ప్రజలు ముక్కుసూటిగా ప్రశ్నిస్తున్నారు. ప్రజల ఆవేదనను పట్టించుకోకపోతే తీవ్రమైన ఆందోళనలు తప్పవని స్థానికులు స్పష్టంగా హెచ్చరిస్తున్నారు.

# రాంసాగర్ లో పనుల జాతర కార్యక్రమం ప్రారంభం

**సామాన్యుడి అస్త్రం సిద్దిపేట :** సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలం రాంసాగర్ గ్రామంలో ఈరోజు పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో "పనుల జాతరలో" భాగంగా రాయపోల్ మండలం రాసాగర్ గ్రామంలో మురికి కాలువలను శుభ్రం చేయడం జరిగింది చెట్లను ఇంటింటికి పంచి నాటించడం జరిగింది. ఇంటింటికి తిరిగి ఆరోగ్యం సర్వే ద్వారా జ్వర పీడితులను గుర్తించడం జరిగింది. వారిని రాయపాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపించి రక్త పరీక్షలు చేపించడం జరిగింది. ఇంటింటికి తిరిగి పరిసరాల పరిశుభ్రత ,వ్యక్తిగత పరిశుభ్రత, డ్రైడేబి ఫ్రైడే యొక్క ప్రాముఖ్యతను వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో రాసాగర్ పంచాయతీ కార్యదర్శి గణేష్, హెల్త్ అసిస్టెంట్ దేవసాని వాసుదేవ్, గ్రామ కారోబార్ రాగి హరికృష్ణ, ఆశా కార్యకర్తలు గిరిజ, సుకన్య , గారిని మరియు విలేజ్ శానిటేషన్ సిబ్బంది సుజాత , నర్సమ్మ, నాంపల్లి, బిక్షపతి, గారినీ శాలువతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ




పెద్దలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.

## సొంతగూటికి చేరిన నోముల వెంకట్ రెడ్డి




**సామాన్యుడి అస్త్రంధర్మారం :** ధర్మారం మండలం పత్తిపాక చైర్మన్ నోములు వెంకటరెడ్డి శుక్రవారం రోజున రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి మంత్రి అడ్లురి లక్ష్మణ్ కుమార్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాగిరెడ్డి తిరుపతి రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రుప్లనాయక్, వైస్ చైర్మన్ అరిగే లింగయ్య, మాజీ చైర్మన్ కొత్త నరసింహులు,మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కమలా హై స్కూల్ లో సిబిఎస్ఇ సౌత్ జోన్-1 తైక్వాండ్ ఛాంపియన్షిప్ 2025 పోటీలు.

**సామాన్యుడి అస్త్రం ప్రకాశం:** సిబిఎస్ఇ సౌత్ జోన్-1 తైక్వాండ్ ఛాంపియన్ షిప్ 2025 పోటీలు ప్రకాశంజిల్లా,మార్కాపురం పట్టణంలో ఉన్న స్థానిక కమలా సి బి ఎస్ ఈ హైస్కూలు నందు ఆగస్టు 22న ఘనంగా ప్రారంభించడం జరిగిందని పాఠశాల ప్రిన్సిపల్ డా?స్వరూప్ రంజన్ ఒక ప్రకటన లో తెలిపారు. ఈ పోటీలు ఆగస్టు 22 నుంచి ఆగస్టు 24 వరకు జరుగుతాయని ఆయన తెలిపారు. ముందుగా ఈ కార్యక్రమాన్ని కమలా విద్యాసంస్థల కరస్పాండెంట్ పవన్ కుమార్, అకడమిక్ డైరక్టర్ పవన్ సింధుజ జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. ఈ సందర్భంగా కరెస్పాండంట్ పెనుగొండ పవన్ కుమార్ మాట్లాడుతూ వెనుకబడిన మన పశ్చిమ ప్రకాశం ప్రాంతంలో మార్కాపురం పట్టణంలోని మా విద్యాసంస్థ కమలా సి బి ఎస్ ఈ హై స్కూల్ నందు జాతీయ స్థాయి సి బి ఎస్ ఈ సౌత్ జోన్-1 తైక్వాండ్ ఛాంపియన్షిప్ 2025 పోటీలు నిర్వహించడం ఎంతో గర్వంగా ఉందని పేర్కొన్నారు. ముఖ్య అతిధులుగా సిబిఎస్ఇ తైక్వాండ్ టోర్నమెంట్ అబ్జర్వర్ డా? సి. దొరై , ఆర్గనైజింగ్ సెక్రటరీ ముకేష్ కుమార్, ఎ.పి.తైక్వాండ్ అసోషియేన్ వైస్ ప్రెసిడెంట్ ఎస్.కె. అబ్దుల్ సలాం , ఆర్గనైజింగ్ కమిటీ ప్రెసిడెంట్ అఖిల్ పాల్గొన్నారు. ఈ పోటీలలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, తమిళనాడు, అండమాన్, పుదుచ్చేరి నుంచి సుమారు 1200 మంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొనడం జరిగిందని తెలిపారు. ఈ పోటీలలో అండర్ 14, అండర్17, అండర్ 19




విభాగాలలో విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొనడం జరిగిందన్నారు.

# నకిలీ తేనెను తయారు చేస్తున్న వ్యక్తి అరెస్ట్

**సామాన్యుడి అస్త్రం ప్రేజ్ఞాపూర్:**

**నకిలీ తేనెను తయారు చేస్తున్న వ్యక్తిని మరియు తయారుచేసిన తేనెను పట్టుకున్న సిద్ధిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, గజ్వేల్ పోలీసులు**

**నిందితుని వివరాలు**

మన్సూర్ ఆలమ్ తండ్రి మక్సుద్ ఆలమ్ వయస్సు 33 సం. బైన్యా సిరిసియా కుర్ద్ చంపారార, బీహార్ రాష్ట్రం. ప్రస్తుత నివాసం ప్రజ్ఞాపూర్. మండలం గజ్వేల్, జిల్లా సిద్ధిపేట ప్రజ్ఞాపూర్ ఒకరి ఇంట్లో కిరాయికి ఉంటున్న పై నిందితుడు గత కొన్ని రోజుల నుండి నకిలీ తేనె తయారుచేసి వివిధ టీ షాపులలో మరియు ఇతర షాపులలో అమ్ముతున్నాడని నమ్మదగిన సమాచారంపై సిద్ధిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు మరియు గజ్వేల్ పోలీసులు తేదీ: 21-08-2025 సాయంత్రం ఆరు గంటల సమయమున ప్రజ్ఞాపూర్ లో ఇంటి పై రైడ్ చేసి అదుపులోకి విచారించగా నకిలీ తేనే తయారు చేస్తున్నానని ఒప్పుకున్నాడు ఎలా తయారు చేస్తాడో కూడా చేసి చూపించాడు

**స్వాధీనం చేసుకున్న నకిలీ తేనె మరియు ఇతర వస్తువులు**

1) 20 కేజీ అఫ్ హనీ మిక్సడ్ ఏడు బాటిల్స్ . 2) పటిక 1/2కేజీ 3) షాంపూ -100 గ్రామ్స్ 4) చిన్న గ్యాస్ సిలిండర్ మరియు స్టవ్ 5) వడపోత కోసం ఉపయోగించే కాటన్ వస్త్రం 6) ఒక వివో మొబైల్ ఫోన్ 7) బాక్స్ 8) చక్కెర 1/2 కిలోలు. పై వస్తువులను స్వాధీనం చేసుకొని గజ్వేల్ ఎస్ఐ రఘుపతి కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు. పై నిందితులిద్దరిని అరెస్టు చేయడం జరిగింది.

**ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు మాట్లాడుతూ**

గ్రామాలలో పట్టణాలలో టీ కొట్టు లల్లో షాపులలో తేనే బాటిల్స్ కొనేటప్పుడు చూసి కొనాలని బ్రాండెడ్ కంపెనీ వి మాత్రమే కొనుగోలు చేయాలని సూచించారు. ఎక్కడైనా ఏదైనా కల్తీ జరిగిన మరియు హెూటళ్లల్లో కళ్ళు డిపోల వద్ద ఇతర ప్రదేశాలలో ఎవరైనా గంజాయి ఇతర మత్తు పదార్థాలు, ఇసుక మరియు బొగ్గు, పిడిఎస్ రైస్ అక్రమంగా దాచిపెట్టిన లేదా రవాణా చేస్తున్నట్లు సమాచారం ఉంటే వెంటనే



పోలీసులకు సమాచారం అందించాలని లేదంటే డయల్ 100, సిద్ధిపేట టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447,లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. కమిషనర్ కార్యాలయం నుండి జారీ చేయనైనది.

# ఏఐటియుసి ఫిట్ కమిటీ ఆధ్వర్యంలో ఇ అండ్ ఎం సత్యనారాయణ డైరెక్టర్ కు సన్మానం

**సామాన్యుడి అస్త్రం గోదావరిఖని :** సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ కు డైరెక్టర్ ఇ అండ్ ఎం గా ఉన్న సత్యనారాయణ సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడికె 11వ ఇంక్లైన్ ను సందర్శించిన సంధర్భంగా ఏఐటియుసి ఫిట్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఆర్జీ వన్ జి.ఎం.కమిటి మెంబర్ సిద్దమల్ల రాజు, ఫిట్ సెక్రటరీ నాయిని శంకర్, సహాయ కార్యదర్శి గొడిశల నరేశ్ లు డైరెక్టర్ కు శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ జిడికె 11వ ఇంక్లైన్ సింగరేణి లో పెద్ద మిషన్ మైనింగ్ అని ఎక్కువ సంఖ్యలో కార్మికులు క్రమ శిక్షణ తో విధులు నిర్వహిస్తున్నారని వారందరికి అభినందనలు తెలుపుతున్నానని, నన్ను సన్మానించిన ఏఐటియుసి ఫిట్ కమిటీ నాయకులకు కృతజ్ఞతలు అని, ఈ మైన్ లో ఫిట్ ఇంజనీర్ గా విధులు నిర్వహించానని తన జ్ఞాపకాలను గుర్తు చేశారు. కార్మికులందరు కష్టపడి ప్రమాదాలు లేని



బొగ్గు ఉత్పత్తి ని సాధించి సంస్థ ను పది కాలాల పాటు రక్షించుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ నెల చివర్లో పదవి విరమణ చేస్తున్న సందర్భంగా డైరెక్టర్ కు సన్మానం చేయడం జరిగిందని ఏఐటియుసి నాయకులు పేర్కొన్నారు. డైరెక్టర్ తన శేష జీవితాన్ని ప్రశాంతంగా గడపాలని వారు ఆకాంక్షించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు శంకరయ్య, వెంకటేశ్వర్లు, పొన్నం రంజిత్, కండె కీర్తి శేఖర్, గోస్కుల శ్రీనివాస్, తిరుపతి, సురేష్, రాజెందర్, శ్రీ కాంత్, రమేశ్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించిన నాయకులు

**సిపిఐ రాష్ట్ర మహాసభల్లో**

**సామాన్యుడి అస్త్రం గోదావరిఖని :** మేడ్చల్ జిల్లా గాజుల రామారంలో జరుగుతున్న సిపిఐ రాష్ట్ర నాలుగవ మహాసభల్లో పెద్దపల్లి జిల్లా ప్రతినిధులు పాల్గొన్నారని సిపిఐ నగర కార్యదర్శి కే.కనకరాజు పేర్కొన్నారు. శు క్రవారం తో సిపిఐ రాష్ట్ర మహాసభలు ముగిసాయని, మహాసభల అనంతరం మహాసభ లో చేసిన తీర్మానాల ప్రకారం ప్రజా పోరాటాలు, ఉద్యమాలు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ముఖ్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాల పై ఆందోళన కార్యక్రమాలు చేపడతామని మహాసభ లో పాల్గొన్న ప్రతి నిధులు తీర్మానం చేశారని ఆయన పేర్కొన్నారు. మహాసభ ఆవరణలో ఏర్పాటు చేసిన అమరవీరుల స్థూపం వద్ద జిల్లా ప్రతి నిధి వర్గం నివాళులు అర్పించారని ఆయన పేర్కొన్నారు. ఇంకా




ఈ మహాసభలో పాల్గొన్న వారిలో సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ తో పాటు తదితరులు ఉన్నారు.

## బీజేపీ నాయకులు ముందస్తు అరెస్టు




**సామాన్యుడి అస్త్రం గజ్వేల్ :** ప్రజా సమస్యలపై సెక్రటేరియట్ ముట్టడికి బిజెపి పిలుపునిచ్చిన నేపథ్యంలో, గజ్వేల్ పట్టణంలో బిజెపి నాయకులను ఉదయం తెల్లవారుజామున పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. రేవంత్ రెడ్డి ప్రజలకు ముఖ్యమంత్రిగా కాకుండా ఢిల్లీ పర్యటనలకే పరిమితమైన సీఎం. మున్సిపల్ శాఖ మంత్రిగా ఆయన ప్రాధాన్యత ప్రజా సేవ కాదు కమీషన్లే.. సమస్యలు పరిష్కరించలేని ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే, ప్రజాస్వామ్యాన్ని అణగదొక్కే కాంగ్రెస్ పాలన తెలంగాణకు అవసరం లేదు! బిజెపి ప్రతి సమస్యపై, ప్రతి వీధిలో ప్రజలతో కలిసి పోరాటం చేస్తుంది. ఈకార్యక్రమంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్, గజ్వేల్ మండల అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్, సీనియర్ నాయకులు ఎల్కంటి సురేష్, నత్తి శివకుమార్, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్, మండలా బిజెపి ప్రధాన కార్యదర్శులు మాదుగురి నరసింహా ముదిరాజ్, నాయిని సందీప్ కుమార్, ఇప్పా స్వామి, బార్ అరవింద్, ఉపాధ్యక్షులు వడ్డేపల్లి ప్రసాద్, నాయకులు గడియారం రాజేశ్వర్ చారి తదితరులు పాల్గొన్నారు.

## రామకోటి రామరాజు రామభక్తికి మెచ్చి ప్రముఖ కవి తాటి కిషన్ అపురూప కావ్యాన్ని అందించారు

**సామాన్యుడి అస్త్రం గజ్వేల్ :**

రామకోటి రామరాజు రామ నామమే ప్రాణమని తెలుగురాష్ట్రాల్లో గత 26 సంవత్సరాల నుండి నిర్విరామంగా చేస్తున్న రామభక్తి అమోఘం అని సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణాన్నికి చెందిన ప్రముఖ కవి, రచయిత అయిన తాటి కిషన్ , రామకోటి రామరాజు రామభక్తి కావ్య రూపకంగా తన కలంతో రచించి శుక్రవారం నాడు సన్మానించి అందించిన అపురూప కావ్యం.



**రామ నామమే అతని జీవన యానము**

నొసట తిలకం దిద్ది కలియుగ రాముడవు హృదయాంతరాలలో పూజ ఆమోదుడవు కాషాయము వేసి కారుణ్య మూర్తుండవు ఏమి ఆశించని నిర్మల యుద్ధ యోధుడవు ఉచ్ఛ్వాస, నిచ్ఛ్వాస రామనామము నీది ప్రతి కార్యమందున పరిత్యాగ భోదివి అణువణువు నీలో "రామ" అంటున్నది తణువంత నీది తాండవమై మోగుతున్నది పేదరికము ఎంతగా పీడించి వేధించిన రామ పథము ఎప్పుడు వీడ లేదు కంచర్ల గోపన్న మారు రూపము నీవు వంశ నామము మార్చి వెలిగావు రామదాసుగా ఏ పూర్వ సుకృతమో "రామా " అని పిలిచావు ఏ జన్మ ఫలితమో రామ బాట నడిచావు నిను కన్న మాత పిత ధన్యులయ్యారు స్వర్గ మందున నిను చూసి తెగ మురిసేరు తెలంగాణ చుట్టూర ఆధ్యాత్మిక పరిమళానివి మనసు సుఖ సౌఖ్యాల విత్త ప్రధాతవు బ్రతుకు అర్థ మెరిగిన బహు ముఖ ప్రజ్ఞడవు మానవ జన్మ మర్మము విప్పే యోజ్ఞడవు ఆర్ధ కవి, వాగ్గేయ కారుడు తాటి కిషన్

## కొత్తగా చేపట్టే పనుల భూమి పూజ




**సామాన్యుడి అస్త్రం ధర్మపురి :** రాష్ట్ర మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు వెల్గటూర్, రాజక్కపల్లి, శాఖపూర్ గ్రామాలలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గుండాటి గోపిక - జితేందర్ రెడ్డి, మరియు ఎంపీడీఓ కృపాకర్ సమక్షంలో పనుల జాతర - 2025 లో భాగంగా కొత్తగా చేపట్టే పనులకు మరియు భూమిపూజా చేశారు. అనంతరం ఇటీవల రాజక్కపల్లి గ్రామంలో నూతనంగా వేసిన సీసీ రోడ్డును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గొల్ల తిరుపతి, మాజీ సర్పంచ్ మెరుగు మురళి గౌడ్, బందెల ఉదయ్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ గుండాటి సందీప్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు మేడి మల్లేష్, దొరిశెట్టి మల్లేశం, వేముల ప్రవీణ్, ఎర్రోళ్ల సతీష్, కొండ్ర రవి,పత్తిపాక తిరుపతి,బోడకుంటి తిరుపతి, శేఖర్,శ్రీకాంత్, పోశయ్య, ఎండి నజీర్,ఎండి జలీల్,కుంటాల రాజు,తనుగుల సురేష్,కొలకాని రవి,గర్వన్దుల శ్రీనివాస్,గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ధర్మారంలో నిర్వహించిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శంకుస్థాపన

**సామాన్యుడి అస్త్రం పెద్దపెల్లి :** ధర్మారం మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో 20 లక్షల రూపాయల అంచనా వ్యయంతో జిల్లా కలెక్టర్ నిధుల ద్వారా నిర్మించనున్న లో డార్మేటరి గదుల నిర్మాణానికి మరియు 12 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిధుల ద్వారా నిర్మించనున్న అంగన్వాడీ భవన నిర్మాణానికి అధికారులు మండల నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం కస్తూర్బా పాఠశాలను అధికారులతో కలిసి సందర్శించి విద్యార్థులు ఉపాధ్యాయులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డార్మేటరి గదుల నిర్మాణాన్ని వీలైంత త్వరగా పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకోవచ్చే విధానంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# వంగపల్లి గ్రామంలో పలు పనులకు ప్రారంభ జాతర భూమి పూజ



**సామాన్యుడి అస్త్రం కమలాపూర్ :** వంగపల్లి గ్రామంలో ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా ప్రవేశపెట్టిన పనుల జాతర పోస్టర్ పంచాయతీ రాజ్, శిశు సంక్షేమ శాఖ మంత్రి దానసారి సీతక్క ఆవిష్కరంచిన విషయం విధితమే. అయితే ఇవ్వాల పలు పనులు గ్రామంలో భూమి పూజ కార్యక్రమలు నిర్వహించారు. పనుల జాతరలో భాగంగా గ్రామంలో పశువుల షెడ్డు, ఇంకుడుగుంత భూమి పూజ చేసారు, అనంతరం పశువుల మేత కుండీ ఇనాగ్రేషన్ చేసారు. పలువురికి సన్మానంలు చేసారు వారిలో ఉపాధి హామీలో ఎక్కువ పని దినాలు చేసిన అంకిల్ల నరేష్, కవిత కుటుంబం, డిసబిలిటీ లో భాగంగా 40 రాజులు పూర్తి చేసుకున్న ఎలుకటి పెద్ద సమ్మయ్య, ఆకునూరి శంకరయ్య,చిలువేరు సమ్మయ్యలకు గ్రామపంచాయతీ ఆవరణలో సన్మానం చేసారు. ఈ కార్యక్రమంలో వంగపల్లి స్పెషల్ ఆఫీసర్ వెటర్నరీ డాక్టర్ విక్రమ్, వంగపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి విద్య సాగర్ రెడ్డి,ఫీల్డ్ అసిస్టెంట్ రాజుకుమార్, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# ఇదిగో తెల్ల చీర.. ఇదిగో మల్లెపూలు..






**అదిగో మళ్ళీ కేపీ పాట...**

**కొత్త మ్యూజిక్ చానెల్ లోగోను ఆవిష్కరించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**

**ఇదిగో తెల్ల చీర పాటలు విడుదల చేసిన మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి..**

**హాజరైన షాద్ నగర్ ప్రముఖులు.. జర్నలిస్టులు..**

**అంగరంగ వైభవంగా మొబైల్ అడ్డాలో ఛానల్, పాట ఆవిష్కరణ కార్యక్రమం..**

**కార్యక్రమానికి హాజరైన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, శివశంకర్ గౌడ్, మాజీ జెడ్పీటీసీలు వెంకటరామిరెడ్డి, తాండ్ర విశాల..**

**విశిష్ట అతిథులుగా కృష్ణ అభిమానులు కస్తూరి రంగనాథ్, తాండ్ర శ్రవణ్ రెడ్డి..**

**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్ :** ఇదిగో తెల్ల చీర.. ఇదిగో మల్లెపూలు.. అంటూ 80వ దశకంలో సూపర్ స్టార్ కృష్ణ, అందాలనేటి జయప్రద చేసిన సందడిని.. వేసిన చిందులను ఎవరు మర్చిపోరు.. అద్భుతమైన ఆ పాటను మరోసారి గుర్తుకు చేస్తూ జర్నలిస్ట్ కేపీ, కళాకారిణి ప్రశాంతితో కలిసి చిందులు వేశారు. అంగరంగ వైభవంగా జరిగిన ఈ కార్యక్రమానికి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అదేవిధంగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీఖాన్ బాబర్, శివశంకర్ గౌడ్, మాజీ జెడ్పీటీసీలు వెంకటరామిరెడ్డి, తాండ్ర విశాల, విశిష్ట అతిథులుగా కృష్ణ అభిమానులు కస్తూరి రంగనాథ్, తాండ్ర శ్రవణ్ రెడ్డి, చెంది తిరుపతిరెడ్డి, బాలరాజ్ గౌడ్, ఎంపిటిసి భార్గవ్ కుమార్ రెడ్డి, గిరిజన నేత రఘునాయక్, మహమ్మద్ ఇబ్రహీం, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కేపీ మ్యూజిక్ ఛానల్ ను ప్రారంభించగా, మాజీ ఎమ్మెల్యే ప్రతాపరెడ్డి ఇదిగో తెల్ల చీర పాటను ఆవిష్కరించారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, మాజీ జెడ్పీటిసి తాండ్ర విశాల, శ్రవణ్ రెడ్డి, మాజీ జెడ్పీటిసి వెంకటరామిరెడ్డి, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, బాలరాజు గౌడ్, చెంది తిరుపతిరెడ్డి, సీనియర్ జర్నలిస్టులు ఎల్ మోహన్ రెడ్డి, సంజీవ్ కుమార్, ఎల్. రమేష్ కుమార్, రాఘవేంద్ర గౌడ్, నరసింహారెడ్డి, సాయి, రాకేష్ తదితర జర్నలిస్టులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

**మంచి కళాకారులు కేపీ.. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**

పాత్రికేయ వృత్తిలో కొనసాగుతున్నప్పటికీ భిన్న రంగాలలో సత్తా చాటుతూ బహుముఖ ప్రజ్ఞాశాలిగా జర్నలిస్టు కేపీ వెలుగొందుతున్నారని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రశంసించారు. ఒకప్పుడు జనాధరణ పొందిన పాటలను ఎంచుకొని చక్కని ప్రదర్శనతో నేటి తరాలకు అప్పటి సాహిత్యాన్ని ఇప్పటి యువతకు అందజేయడం అభినందనీయమన్నారు. ఇలాంటి కళాకారులకు తన వంతు సహాయ సహకారాలు ఎప్పటికీ ఉంటాయని స్పష్టం చేశారు. భవిష్యత్తులో కళాకారులను ప్రోత్సహించే విధంగా కొన్ని ఆలోచనలు ఉన్నాయని, వాటిని త్వరలోనే ఆవిష్కరిస్తానని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. సినిమా రంగంలో కేపీని చూసే విధంగా తనకు ఆలోచన ఉందని ప్రకటించారు.

**నవ్వులే.. నవ్వులు**

తెల్ల చీర, మల్లెపూలు పాట వీక్షించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాట గురించి ప్రస్తావిస్తూ తెల్లచీర మల్లెపూలు అంటూ చలోక్తులు విసిరారు. ఈ పాట చూశాక అందరూ సంతోషంగా వెళ్లాలని చెప్పడంతో నవ్వులు పూశాయి. ఇలాంటి సినీ సంబంధిత కార్యక్రమాలు ఎంతో ఆనందాన్ని కలిగిస్తాయని, ప్రతి ఒక్కరూ ఇలాంటి కార్యక్రమాలను తప్పకుండా వీక్షించాలని, కేపీ న్యూస్ ఛానల్ ఒక కొత్త కోణంలో ముందుకు వెళుతుందని తాను ఆశిస్తున్నట్లు ఎమ్మెల్యే వివరించారు.

**సినిమా చూసిన అనుభూతి కలిగింది**
**మాజీ ఎమ్మెల్యే ప్రతాపరెడ్డి..**

జర్నలిస్ట్ కేపీ విడుదల చేసిన పాట చూస్తుంటే ఒక సినిమా చూసిన అనుభూతిని పొందానని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి అన్నారు. కేపీ కొత్త పాటను ఆవిష్కరించిన ఆయన అనంతరం మాట్లాడుతూ కళ మీద ఉన్న ప్రేమతో రూపాయి వెను రాకపోయినా ఇలాంటి పాటలను రూపొందించడానికి ఖర్చు పెట్టి విడుదల చేస్తూ తనలో ఉన్న కళాకారుడిని వెలుగులోకి తెచ్చే ప్రయత్నం చేస్తున్న కెపి అభినందనీయడని అన్నారు. కళా రంగాన్ని ఒక ఫ్యాషన్ గా భావించి ఖర్చుకు వెనకాడకుండా చక్కగా చిత్రీకరించడం తనని ఎంతో ఆకర్షించిందని అన్నారు. కళాకారుడికి ఉండవలసిన లక్షణాలన్నీ కేపీకి ఉన్నాయని, ఇది అభినందనీయమని అన్నారు. అతనికి అడుగడుగునా సహకరిస్తున్న జర్నలిస్టులను ఆయన అభినందించారు. కేపీ మ్యూజిక్ ఛానల్ ద్వారా మొదటి పాటను ఆవిష్కరించే అవకాశం కలిగించినందుకు సంతోషంగా ఉందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

**కెపి అన్న అందరికీ ఆదర్శం..**
**మాజీ జెడ్పీటిసి తాండ్ర విశాల..**

జీవితంలో ఏదో ఒకటి సాధించాలని కోరిక అందరికీ ఉంటుంది.. కానీ పరిస్థితుల కారణంగా ముందుకు వెళ్లలేము.. అలాంటి వారికి ధైర్యాన్ని ఇచ్చి ఆదర్శంగా నిలబడే విధంగా కేపీ అన్న అడుగులు ముందుకు పడుతున్నాయని, అభినందనీయమని మాజీ జెడ్పీటిసి తాండ్ర విశాల అన్నారు. కార్యక్రమానికి హాజరైన ఆమె మాట్లాడుతూ పాటకు సంబంధించిన కొరియోగ్రఫీ కూడా అద్భుతంగా ఉందని ఆమె ప్రశంసించారు. ఇలాగే ధైర్యంగా ముందడుగు వేస్తూ మాలాంటి వారందరికీ స్ఫూర్తిగా నిలవాలని ఆమె ఆకాంక్షించారు. కొత్త మ్యూజిక్ ఛానల్ ఏర్పాటు చేసినందుకు అభినందనలు తెలిపారు.

**నా అభిమాన హీరో పాట సంతోషాన్ని ఇచ్చింది..**
**కాంగ్రెస్ నేత తాండ్ర శ్రవణ్ రెడ్డి**

నేను ఎంతగానో అభిమానించే హీరో కృష్ణ గారి పాటను కేపీ చేయడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని కాంగ్రెస్ సీనియర్ నేత తాండ్ర శ్రవణ్ రెడ్డి అన్నారు. సూపర్ స్టార్ కృష్ణ అంటే మంచి మనసుకు నిదర్శనం అని, మంచి మనసున్న అలాంటి హీరో పాటను అంతే మంచి మనసున్న మాజీ ఎమ్మెల్యే ప్రతాపరెడ్డితో విడుదల చేయించడం సంతోషకరమని అన్నారు. హీరో కృష్ణ లాగే ధైర్యంగా ముందు అడుగు వేసే కెపి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు.

**కేపీలో హీరోలే కనిపిస్తున్నారు..**
**మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్**

గతంలో ఎన్టీ రామారావు పాట చేసినా, ఇప్పుడు కృష్ణ గారి పాట చేసిన ఆ నటులే కళ్ళకు కనిపించేలా చక్కని ప్రదర్శనతో కేపీ ఆకట్టుకున్నారని మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ అన్నారు. జర్నలిస్టుగా, నటుడిగా, గాయకుడిగా భిన్న రంగాలలో రాణిస్తూ తన ప్రత్యేకతను చాటుతున్నారని అభినందించారు. ఇలా చేయడం అందరివల్ల సాధ్యం కాదని ఇది కేపీ లాంటి కొందరికే సాధ్యమని ఆయన అన్నారు. పాట చిత్రీకరణ అద్భుతంగా ఉందని కొనియాడారు.

**హేళన చేసిన వారే వాహ్వా అంటున్నారు..**
**మాజీ జెడ్పీటిసి వెంకటరామిరెడ్డి..**

పాటలు పాడడం, నృత్యాలు చేయడం మొదటి నుంచి తన అభిరుచిగా మార్చుకున్న కేపీ గతంలో పాటలు పాడుతుంటే హేళన చేసిన వారే ఇప్పుడు వాహ్వా అనే రీతికి కేపీ ఎదిగారని ప్రశంసించారు. కళాకారుడిగా తనతో పాటు ఉద్యమంలో కూడా పాలుపంచుకుంటున్న కేపీ కళా రంగంలో ఇంతింతై ఎదగడం తనకు సంతోషాన్ని ఇస్తుందని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో ఆయన మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు సంజీవ్ కుమార్, మోహన్ రెడ్డి, రంగనాథ్, రాఘవేంద్ర గౌడ్, లక్కాకుల రమేష్ కుమార్, నరసింహారెడ్డి, నరేష్, బూర్గుల రమేష్, ఎస్బి బాలు, రాకేష్, రవితేజ, నరేందర్, దర్శనం శంకర్, జగన్, ప్రవీణ్ యాదవ్, నాయకులు బాలరాజు గౌడ్, మాజీ ఎంపిటిసి భార్గవ్ కుమార్ రెడ్డి, రాయికల్ శ్రీనివాస్, లింగారెడ్డిగూడెం అశోక్, మధురపురం శ్రీనివాస్, శీను నాయక్, చిలకమర్రి రవీందర్ రెడ్డి, జాంగారీ రవి, కత్తి చంద్రశేఖరప్ప, మొబైల్ అడ్డా నిర్వాహకుడు నవీన్ తదితరులు పాల్గొన్నారు

# జప్తినాచారం గ్రామంలో పనుల జాతర కార్యక్రమం ప్రారంభం

**సామాన్యుడి అస్త్రం జప్తినాచారం :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పనుల జాతర, పనుల ప్రారంభోత్సవం కార్యక్రమంలొ భాగంగా జప్తినాచారం గ్రామంలో పనుల జాతర కార్యక్రమం ప్రారంభించి రైతు పొలంలో పండ్ల చెట్లను నాటడం జరిగింది మరియు ఈ సందర్భంగా గ్రామ పారిశుధ్య కార్మికులను శాలువాలతో సన్మానిచడం జరిగింది, ఈ కార్యక్రమంలొ జప్తినాచారం గ్రామ స్పెషల్ ఆఫీస్ ర్, గజ్వెల్ ఆత్మ కమిటీ డైరెక్టర్ పబ్బోజు వీరబ్రహ్మాం,ఇందిరామ్మా కమిటీ సభ్యులు వడ్లకొండ సవిత, ముస్త్యాల మల్లయ్య, మాజీ సర్పంచ్ ముస్త్యాల కనకయ్య, ఐ ఎన్ టీయూసీ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు వడ్లకొండ రవీందర్ గౌడ్, ఆశ వర్కర్ మానస, వివో భవిత, ఎఫ్ ఎ మల్లేశం గ్రామ ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది.



## అనారోగ్యంతో మరణించిన ఎ.ఎస్.ఐ కుటుంబ నికి చెక్ అందజేత

- పోలీస్ కుటుంబాలకు అండగా నిలుస్తాం
- పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్



**సామాన్యుడి అస్త్రం గోదావరిఖని :** రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ రామకృష్ణపూర్ పోలీస్ స్టేషన్ లో ఎఎస్ఐ గా విధులు నిర్వహిస్తూ ఎం. వెంకట్ రెడ్డి, ఎ ఎస్ఐ-70 అనారోగ్యంతో మరణించగా ఆయన భార్య శ్రీలత కి భద్రత ఎక్స్గ్రేషియా 8,00,000/- రూపాయల చెక్ ను ఈ రోజు రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా తన కార్యాలయం లో వారికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మరణించి ఎ ఎస్ ఐ కుటుంబ ప్రస్తుత స్థితిగతులను సీపీ అడిగి తెలుసుకోవడంతో పాటు, వారి కుటుంబానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ప్రభుత్వపరంగా అందాల్సిన ఇతర బెనిఫిట్లను తక్షణమే అందజేసే విదంగా చూస్తామని తెలియజేశారు. పోలీస్ సిబ్బంది కుటుంబాల సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబర్చడం తో పాటు వారి కుటుంబాలకి అండగా ఉంటామని సీపీ అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ మల్లారెడ్డి, ఏఓ శ్రీనివాస్, రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుల బోర్లాకుంట పోచలింగం పాల్గొన్నారు.

## అక్కారంలో " పనుల జాతర" కార్యక్రమం ప్రారంభం



**సామాన్యుడి అస్త్రం గజ్వేల్:** పంచాయత్ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో "పనుల జాతర" లో భాగంగా గజ్వేల్ మండలం అక్కారం గ్రామం కోనాపూర్ లో అంగన్వాడి భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ ఎంపీడీవో ప్రవీణ్ గజ్వేల్ మండలం పార్టీ బాధ్యులు సుఖేందర్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు యాదగిరి కరుణాకర్ రెడ్డి కుట్ల లక్ష్మారెడ్డి గాడిపల్లి శీను డప్పు గణేష్ అశోక్ రాజు తదితరులు పాల్గొన్నారు

## దూపాడు మసీదు ఘటనలో 2 లక్షల రూపాయలను ముస్లిం మత పెద్దలకు అందజేసిన గూడూరి ఎరీక్షన్ బాబు



**సామాన్యుడి అస్త్రం ప్రకాశం :** ప్రకాశం జిల్లా,త్రిపురాంతకం మండలం, దూపాడు గ్రామంలోని మసీదుకు కొద్దిరోజుల క్రితం గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. దీంతో మసీదులో ఉన్న వస్తువులన్నీ కాలిపోయాయి. ఘటన జరిగినప్పుడు మసీదును పరిశీలించిన టీడీపీ ఇన్ ఛార్జ్ గూడూరి ఎరీక్షన్ బాబు సందర్శించి ఆర్థిక సహాయాన్ని అందిస్తానని మాటిచ్చారు. అన్నమాట ప్రకారం శుక్రవారం రూ. 2 లక్షలు ఆర్థిక సహాయాన్ని గూడూరిఎరిక్షన్ బాబు మసీదు పెద్దలకు అందజేశారు.

## దివ్యాంగుల సమస్యలపై కలెక్టర్ స్పందన,పెన్షన్లకు మళ్లీ దరఖాస్తు చేయాలి



**సామాన్యుడి అస్త్రం బాపట్ల :** బాపట్లలోని కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం ఎస్సీ,ఎస్టీ విభిన్న ప్రతిభావంతుల కోసం ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంకట మురళి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అర్హులైన దివ్యాంగులు పెన్షన్ల కోసం మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు.

# ట్యాంక్ బండ్ పై షోయబుల్లాఖాన్ విగ్రహం పెట్టాలి..

**జర్నలిస్ట్ కేపీ డిమాండ్..**

**షాద్ నగర్ లో ఏర్పాటుకు తాను సిద్ధమని ప్రకటన..**

**షాద్ నగర్ లో టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో జర్నలిస్ట్ షోయబుల్లాఖాన్ కు ఘన నివాళి**

**టిడబ్ల్యూజేఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు రాఘవేందర్ గౌడ్ నరేష్ నేతృత్వంలో ఘన నివాళి**



**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్ :** నిజాంపై అక్షర పోరాటం చేసి తన రెండు చేతులను పోగొట్టుకున్న మహనీయుడు, ఆదర్శాల కోసం విలువైన ప్రాణాలను అర్పించి జర్నలిస్టులకు ఆదర్శ ప్రాయుడైన షోయబుల్లాఖాన్ విగ్రహాన్ని ట్యాంకుబండు మీద ఏర్పాటు చేయాలని టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు జర్నలిస్ట్ ఎండి ఖాజాపాషా (కేపీ) డిమాండ్ చేశారు. షాద్ నగర్ లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్థలాన్ని కేటాయిస్తే తన సొంత ఖర్చుతో విగ్రహాన్ని ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. నిజాం పోరాట యోధుడు, జర్నలిస్ట్ షోయబుల్లాఖాన్ 77వ వర్ధంతిని పురస్కరించుకొని షాద్ నగర్ పట్టణ కూడలిపై షాద్ నగర్ టిడబ్ల్యూజేఎఫ్ శాఖ అధ్యక్ష కార్యదర్శులు రాఘవేందర్ గౌడ్ నరేష్ ఆధ్వర్యంలోస్థానిక జర్నలిస్టులు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు ఆయన మాట్లాడుతూ నిజాం ప్రభుత్వ నిరంకుశత్వాన్ని వ్యతిరేకిస్తూ అక్షర పోరాటం చేసిన షోయబుల్లాఖాన్ జర్నలిస్టులకు ఆదర్శమని ప్రశంసించారు. అలాంటి మహనీయుడికి గుర్తింపు ఇవ్వాల్సిన అవసరం ఉందని అన్నారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్ మాట్లాడుతూ చరిత్రలో గుర్తుంచుకోవలసిన జర్నలిస్టులు కొందరే ఉన్నారని అలాంటి వారిలో షోయబుల్లాఖాన్ ముందువరుసలో ఉంటారని ప్రశంసించారు. ఆయన ఆదర్శంగా ప్రతి జర్నలిస్టు నిజాయితీగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రధాన కార్యదర్శి నరేష్ మాట్లాడుతూ నిజాం నిరంకుశత్వం నుంచి ప్రజలను కాపాడేందుకు తన రెండు చేతులను పోగొట్టుకున్న షోయబుల్లాఖాన్ ను చరిత్ర ఇప్పటికీ మర్చిపోతున్నారనీ జర్నలిస్టులు లక్కాకుల రమేష్ కుమార్, కస్తూరి రంగనాథ్, నరసింహారెడ్డి, అప్సర్, సురేష్, రాకేష్, సాయినాథ్ రెడ్డి, కృష్ణ, జగన్, మహేష్, బాలు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో చేసిన మంచి పనులే శాశ్వతం

**రాజకీయాలకు అతీతంగా భవాని మాత దేవాలయం అభివృద్ధి చేద్దాం**

**అందరిలా పీడించి పిప్పి చేయను.. ఎమ్మెల్యే శంకర్ సంచలన కామెంట్స్**

**ఎలికట్ట భవానీ మాత ఆలయ అభివృద్ధికి కలిసి రండి**

**ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో పుర ప్రముఖులు, గ్రామస్తులతో సమావేశం**

**విరాళాలను ఆహ్వానించిన ఎమ్మెల్యే శంకర్**

**రూ. 21 లక్షలు స్వచ్ఛందంగా ప్రకటించిన దాతలు, భక్తులు**

**కొత్తూరు మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి రూ. 5లక్షల ప్రకటన**

**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్ :** సమాజం కోసం చేసిన మంచి పనులే జీవితంలో చివరకు చిరస్థాయిగా నిలబడతాయని సొంత స్వార్థం మానుకొని కొంత సమాజం కోసం వెచ్చించాలని అందరిని కాపాడే ఆ మహాతల్లి ఎలికట్ట భవాని మాత ఆలయ అభివృద్ధి కోసం భక్తులు పాటుపడాలని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ శివారులోని ఎలికట్ట భవాని మాత ప్రాచీన దేవాలయం అభివృద్ధి కోసం ప్రభుత్వం 50 లక్షల రూపాయలు మంజూరు చేసిన నేపథ్యంలో భక్తులు కూడా మరింత కానుకలు విరాళాలు ఆలయానికి సమర్పిస్తే కనీవిని ఎరుగని రీతిలో ఈ ఆలయం ఈ ప్రాంతం రాష్ట్రస్థాయిలోనే అగ్రగామిగా నిలుస్తుందని ఎమ్మెల్యే కోరారు. శుక్రవారం ఆలయ ప్రాంగణంలో ఎలికట్ట భవాని మాత దేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ ముత్యాలరాజు ఆధ్వర్యంలో పాలకమండలి సభ్యులతోపాటు పుర ప్రముఖులు మాజీ ప్రజా ప్రతినిధులు భక్తులు తదితర కంపెనీలకు చెందిన పారిశ్రామికవేత్తలు అభివృద్ధి సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ ఇచ్చిన పిలుపుమేరకు వేదికపైనే కొత్తూరు మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి 5 లక్షల రూపాయల విరాళాన్ని ప్రకటించారు. ఆయన దారిలోనే కొందుర్గు సింగిల్ విండో చైర్మన్ దామోదర్ రెడ్డి 2 లక్షలు మరికొందరు రెండు లక్షల చొప్పున విరాళాలు ప్రకటించారు. మొత్తం 21 లక్షల రూపాయలు అభివృద్ధి కమిటీ సమావేశంలో దాతలు ప్రకటించడం విశేషం. దాతల సహకారంతో ప్రహరీ గోడ నిర్మాణం జరుగుతుందని అనేక అభివృద్ధి కార్యక్రమాలు కూడా చేపడతామని ఎమ్మెల్యే ఈ సందర్భంగా ప్రకటించారు. సభలో ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. మనిషికి ఏదీ శాశ్వతం కాదని పోయేటప్పుడు ఏది వెంట రాదని వేదాంత ధోరణితో మాట్లాడారు. ప్రతి మనిషిలో ఆధ్యాత్మిక చింతన అలవాటు పడాలని అన్నారు. ప్రతి ఒక్కరు నీతి నిజాయితీ నిబద్ధతతో వ్యవహరించాలని సమాజం మెచ్చే విధంగా పనులు చేపట్టాలని సూచించారు. శివుడి ఆజ్ఞ లేనిదే చీమైనా కొట్టదనే చందంగా ఆ భగవంతుడి ఆజ్ఞతోనే ఈనాడు ఈ సమావేశం జరుగుతోందని అమ్మవారి ఆలయం అభివృద్ధి చెందితే ఆలయంతో పాటు ఈ ప్రాంతం కూడా ఎంతో అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే అన్నారు.



**ఎమ్మెల్యే సంచలన వ్యాఖ్యలు**

ఆలయ అభివృద్ధి కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎంతోమంది వ్యాపార రీత్యా తాపనులు చేసుకుంటూ వారి లాభాల్లో లేదా వ్యాపారాల్లో తనకు డబ్బులు ఇవ్వడానికి చాలామంది వస్తున్నారని అలాంటి వారి డబ్బులను తిరస్కరిస్తున్నట్లు ఎమ్మెల్యే శంకర్ ధైర్యంగా ప్రకటించడం విశేషం. ఎవరు కొందరు తనకు నెలకు లక్ష రూపాయలు ఇస్తామని వచ్చారని దానిని తిరస్కరించాలని ఆ డబ్బులేవు మంచి పనులకు మీ ప్రాంతంలో వినియోగించాలని పంపించినట్లు కాదని మనం చేసే మంచి పనులు మంచి నిర్ణయాలు మనం ఎల్లకాలం కాపాడతాయని శంకర్ ధీమా వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో తాను గెలిచాక ఏ ఒక్క కంపెనీ నుండి డబ్బులు ఇస్తామని చెప్పిన ఒప్పుకోలేదని, ఖర్చులకు మరికొందరు ఇస్తామని ఇంటి చుట్టూ తిరిగినా తిరిగి పంపించామని ఇవ్వ అవసరాల కోసం వారు చేసే తప్పుల్లో తనను భాగస్వాములుగా చేసినందుకు వస్తుంటారని అలాంటి వారిని పంపించేస్తానని ఎమ్మెల్యే శంకర్ ఎంతో ధైర్యంగా నిజాయితీగా ప్రకటించారు. తాను ఎమ్మెల్యేగా ఉండి ఏ కంపెనీ వారి వద్ద ముక్కుపిండి వసూలు చేయలేదని, అందరిలా పీడించితిని మనస్తత్వం నాది కాదని దేవుడు కూడా అది మెచ్చడని బ్రతికినన్ని దినాలు తనకు నిజాయితీగా నిబద్ధతగా బతకాలని ఉందని అన్నారు. ఎమ్మెల్యే చెప్పిన మాటలు విన్నాక అక్కడ ఉన్న ప్రజలు ప్రజాప్రతినిధులు జర్నలిస్టులు అవాక్కయ్యారు. ఎమ్మెల్యే ఎంతో ధైర్యంగా కుండబద్దలు కొట్టినట్టు చెప్పే విషయాలు విని పెద్ద ఎత్తున చప్పట్లు కొట్టారు. కొందరు కంపెనీల యజమానులను పీడించి పిప్పి చేసి తిన్నారని తనది ఆ నైజం కాదంటూ ప్రకటించారు. వసూళ్లకు తాను వ్యతిరేకినని స్పష్టం చేశారు. అదేవిధంగా ఈ సమావేశంలో ప్రముఖ వ్యాపారవేత్త నాగిళ్ల గోపాల్ గుప్తా, మాజీ మున్సిపల్ చైర్మన్ కే నరేందర్, అభివృద్ధి కమిటీ చైర్మన్ ముత్యాల రాజు, మాజీ జెడ్పిటిసిలు శ్యాంసుందర్ రెడ్డి, వెంకటరామిరెడ్డి, విశాలా శ్రావణ్ రెడ్డి, జర్నలిస్టు కేపీ, పిఎసిఎస్ చైర్మన్ దామోదర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలరాజ్ గౌడ్, మధురాపురం మాజీ ఎంపీటీసీ భార్గవ కుమార్ రెడ్డి, పీనమని శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి విశాల, అగనూర్ విశాల కృష్ణవేణి లతా శ్రీశైలం గౌడ్, అరుంధతి రెడ్డి ఇంకా తదితరులు విరాళాలు ప్రకటించారు. అదేవిధంగా ఏలికట్ట శివారులోని ఆయా పరిశ్రమల యజమానులు స్వచ్ఛందంగా కార్యక్రమానికి విచ్చేసి త్వరలో అమ్మవారి దేవాలయానికి అభివృద్ధి విరాళాలు ఇస్తామని ప్రకటించడం విశేషం. అయితే ఎమ్మెల్యే మాత్రం ఏ కంపెనీ వారు తనకు ఒక్క రూపాయి కూడా ఇవ్వాల్సిన పనిలేదని సభలో చెప్పడం గమనార్హం. ఈ కార్యక్రమంలో అంబా భవాని మాత దేవాలయం చైర్మన్ ముత్యాల రాజు మాజీ జెడ్పిటిసిలు మామిడి శ్యాంసుందర్ రెడ్డి వెంకట్ రామ్ రెడ్డి తాంద్ర విశాల శ్రవణ్ రెడ్డి కొందుర్గు పిఎసిఎస్ చైర్మన్ దామోదర్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలరాజ్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చల్ల శ్రీకాంత్ రెడ్డి మాజీ కౌన్సిలర్లు అంగనూరు విశాల విశ్వం లత శ్రీశైలం గౌడ్ కృష్ణవేణి నాయకులు నాగిళ్ల గోపాల్ గుప్తా రఘునాయక్ చెంది తిరుపతి రెడ్డి అంజయ్య గౌడ్ శ్రీను నాయక్ ముబారక్ అలీ ఖాన్ ఖదీర్ ఆలయ కమిటీ డైరెక్టర్లు నాయకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు..

# దళిత నాయకుడి పై దాడి చెయ్యడం అమానుషం

**రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం గారిని కలిసిన విజయ్**

**నర్సారెడ్డి చేసిన దాడి గురించి వివరించిన విజయ్ కుమార్ బృందం**

**నిందితులు ఎంతటి వారైనా దళితుల పై దాడి చేస్తే చూస్తూ వూరుకోము**



**సామాన్యుడి అస్త్రం గజ్వేల్ :** కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు మరియు రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం గారిని కలిసి సిద్దిపేట జిల్లాలోని గజ్వేల్ నియోజకవర్గంలో ఈ నెల 3 తారీకున మంత్రి గారి మీటింగ్ లో కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కొమ్ము విజయ్ కుమార్ పై డీసీసీ అధ్యక్షులు నర్సారెడ్డి చేసిన దాడి గురించి వివరించిన విజయ్ కుమార్ బృందం. కాంగ్రెస్ పార్టీ దళితుల పార్టీ అని అక్కడక్కడ ఇలాంటి సంఘటనలు జరుగడం బాధాకరం అని ప్రీతం గారు అన్నారు. పై విషయాలన్నీ ఫోర్ మెన్ కమిటీతో చర్చిస్తామని, నిందితులు ఎంతటి వారైనా దళితుల పై దాడి చేస్తే చూస్తూ వూరుకోము అని అన్నారు. ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్ తో పాటు గజ్వేల్ ఆత్మ కమిటీ డైరెక్టర్స్ పబ్బోజు వీర బ్రహ్మం, దుంపలపల్లి శ్రావణ్ కుమార్, ఆకారం శ్రీను, డీసీసీ ఉపాధ్యక్షుడు ఏర్పుల మల్లేశం, ఐఎన్ టీయూసీజిల్లా అధ్యక్షుడు వడ్ల కొండ రవీందర్ గౌడ, అంకిరెడ్డి పల్లి ఉప సర్పంచ్ నర్సింగారావు, తిమ్మారెడ్డిపల్లి గ్రామ అధ్యక్షుడు బ్రహ్మం, మండల్ సీనియర్ నాయకుడు నాగరాజు, ఎన్ ఎస్ యూఐ జిల్లా కార్యదర్శి భాను చందు, జప్తి నాచారం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు ఎం.నర్సింలు, కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటపాటలతో దద్దరిల్లినపల్లె

**భీంపల్లి లో ఘనంగా పోచమ్మ తల్లి బోనాలు**

**బోనం ఎత్తిన ఆడబిడ్డలు**

**చల్లగా చూడు తల్లి అంటూ బోనం సమర్పణ**



**సామాన్యుడి అస్త్రం కమలాపూర్ :** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల భీంపల్లి గ్రామంలో గ్రామ ప్రజలు భక్తులందరూ పోచమ్మ తల్లికి ఘనంగా బోనాలు సమర్పించారు. శ్రావణ మాస చివరివారం కావున ఊరి ప్రజలు అందరూ కలిసి బోనాలు చేశారు. ఊరంతా పండుగ వాతావరణం లో ఆటపాటలతో డప్పు చప్పుళ్లతో మార్మోగిన పల్లె పంటలు బాగా పండాలని ఆరోగ్యంగా ఉండాలని బోనాలు మరియు మేక పిల్లలతో పోచమ్మ తల్లి దేవాలయంలో మొక్కలు చెల్లించారు.

## లైన్స్ క్లబ్ ఆఫ్ సూర్య ఆధ్వర్యంలో వివర్స్ కాలనీయందు ప్రాథమికోన్నత పాఠశాల లో స్కూల్ పిల్లలకు బ్యాగులు పంపిణీ



**సామాన్యుడి అస్త్రం జనగామ :** లైన్స్ క్లబ్ ఆఫ్ సూర్య ఆధ్వర్యంలో భోగారం దయాకర్ బత్తిని శ్రీనివాస్ ఆర్థిక సహాయంతో స్థానిక జనగామ పట్టణంలోని వివర్స్ కాలనీయందు ప్రాథమికోన్నత పాఠశాల లో ఈరోజు అనగా 22 8 2025 రోజున స్కూల్ పిల్లలకు 30 బ్యాగులు పంపిణీ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో పూర్వ రీజన్ చైర్మన్ చందుపట్ల రవీందర్ రెడ్డి సూర్య క్లబ్ అధ్యక్షులు భోగారం దయాకర్ కార్యదర్శి ఎనగంద్ర లక్ష్మీనారాయణ పూర్వాధ్యక్షులు నల్ల యాదగిరి లయన్ బత్తిని శ్రీనివాస్ వార్డు సొసైటీ అధ్యక్షులు గుర్రం నాగరాజు ఉప్పలయ్య వెంకటేష్ బిట్ల శంకరయ్య స్కూల్ టీచర్లు పాల్గొనడం జరిగినది.

## కమలాపూర్ బాబుకు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ యువజన నాయకులు



**సామాన్యుడి అస్త్రం కమలాపూర్ :** ప్రజల సమస్యల పరిష్కారం కోసం అంకిత భావంతో పనిచేస్తూ ప్రజా సంక్షేమ పథకాల అమలులో నిబద్ధత ప్రదర్శించిన కమలాపూర్ మండల ఎంపిడిఓ గుండెకారి బాబు కు ఉత్తమ సేవ ప్రశస అవార్డు పొందిన సందర్భంగా వారికి హార్దిక శుభాకాంక్షలు తెలిపిన యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు దూడ శ్రీకాంత్ గొట్టె రవి మాట్ల రాజేష్ .

## అరెస్టులతో నిరసనలు ఆపలేరు ప్రజల కోసం మా ఉద్యమాలు ఆగవు..

**భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా సాంస్కృతిక శాఖ**

**కో కన్వీనర్ కర్రెడ్ల నరేందర్ రెడ్డి..**



**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్ :** హైదరాబాదులో అకాల వర్షాలు వినాయక చవితి సమీపిస్తున్న నేపథ్యంలో ప్రజల భద్రత ఎంతో ముఖ్యమని రంగారెడ్డి జిల్లా బిజెపి సాంస్కృతిక శాఖ కో కన్వీనర్ కర్రెడ్ల నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. క్రిందకు వేలాడే కరెంటు వైర్లు చెట్ల కొమ్మలు డ్రైనేజీలు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నాయి ఇటీవల హైదరాబాద్ లో జరిగిన సంఘటనలు ప్రాణనష్టానికి బాధ్యత వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ప్రజల కోసం నిరంతరం మా పోరాటాలు ఆగవు మీ అరెస్టులు మమ్మల్ని ఆపలేవు మహానగర విషమ పరిస్థితులనుండి ప్రజలను కాపాడి వినాయక చవితి సంబరాలు ఘనంగా జరిగేటు చూసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మున్నూరు యుగంధర్, మల్లేష్, మహేష్ మరియు కార్యకర్త నాయకులను కార్యకర్తలను అరెస్ట్ చేయడం జరిగింది.

# షాద్ నగర్ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లుకు దక్కిన అరుదైన గౌరవం

**అత్యుత్తమ పనితీరూ ను గుర్తించి డీఐ వెంకటేశ్వర్లు కు బంగారు పతకంతో సత్కారం**

**రాజా బహదూర్ వెంకట్ రామ్ రెడ్డి విద్యా సంఘం తరపున అత్యుత్తమ పనితీరు కనబరచిన పలు పోలీసులకు సివి ఆనంద్ చేతుల మీదుగా సత్కారం**

**పోలీస్ కమిషనర్ సివి ఆనంద్ చేతుల మీదుగా బంగారు పతకం అందుకున్న షాద్ నగర్ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు**

**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్ :** రాజా బహదూర్ వెంకట్రామ్ రెడ్డి ఎడ్యుకేషనల్ సొసైటీ హైదరాబాద్, లో శనివారం 22 ఆగస్టు 2025న నారాయణగూడలోని వై ఎం సి ఏ ఎక్స్ రోడ్‌లో రాజా బహదూర్ వెంకట్రామ్ రెడ్డి 156వ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హైదరాబాద్ పోలీస్ కమిషనర్, డీజీ సివీ ఆనంద్ హాజరయ్యారు. ఆయన దివంగత రాజా బహదూర్ వెంకట్రామ్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సివీ ఆనంద్ మాట్లాడుతూ నిజాం కాలంలో 14వ కొత్వాల్‌గా పనిచేసిన రాజా బహదూర్ వెంకట్రామ్ రెడ్డి చేసిన అద్భుతమైన సేవలను సివీ ఆనంద్ ప్రశంసించారు. ఆయన 1891లో సుబేదార్ గా తన సేవలను ప్రారంభించి నిజాయితీ మరియు నిజాయితీతో పనిచేశాడు మరియు నిజాం కూడా ఆయనను గుర్తించి 1920లో (కొత్వాల్)గా నియమించాడు.తన 14 సంవత్సరాల సర్వీస్‌లో ఆ సమయంలో ప్రబలంగా ఉన్న అనేక సామాజిక దురాచారాలను, మహిళా విద్య సాధికారత, వితంతు పునర్వివాహం మొదలైన వాటిని నిర్మూలించడానికి అవిశ్రాంతంగా కృషి చేశాడు. ఆయన పౌర మరియు పోలీసింగ్ విధులను చాలా బాగా నిర్వహించాడు.తన సొంత తండ్రి మరియు భార్య వంటి వారికి సహాయపడే అనేక విద్యా సంస్థలను కూడా ఆయన స్థాపించారని హైదరాబాద్ తెలిపింది. రాజా బహదూర్ వెంకట్రామ్ రెడ్డి విద్యా సంస్థ సమాజానికి చేసిన సేవను సివీ ఆనంద్ కూడా ప్రశంసించారు. ఈ సందర్భంగా రాజా బహదూర్ వెంకట్రామ్ రెడ్డి విద్యా సంఘం తరపున ఆనంద్, వారి అత్యుత్తమ పనితీరుకు అనేక మంది అధికారులను సత్కరించారు.వారికి బంగారు పతకం మరియు ?5,000 నగదును అందజేశారు.

**సత్కార గ్రహీతలు**

కె. సతీష్ రెడ్డి, ఇన్‌స్పెక్టర్, సైబర్ క్రైమ్, హైదరాబాద్ ఎస్. సురేష్, ఎస్సై సైబర్ క్రైమ్, హైదరాబాద్ ఎస్. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ నుండి షాద్ నగర్ డిఐ



వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమంలో తూర్పు జోన్ డిసిపి శ్రీ బి. బాలస్వామి, ఐపిఎస్, కార్యదర్శి తీగల మోహన్ రెడ్డిబీ అధ్యక్షుడు ఎం.వి. రంగారెడ్డిబీ ఉపాధ్యక్షురాలు.. ఎ. సుకన్య రెడ్డిబీ జాయింట్ సెక్రటరీ వాసుదేవ రెడ్డిబీ రాజా బహదూర్ ఎడ్యుకేషనల్ సొసైటీ కోశాధికారి జి. కృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఇతర నగర పోలీసు అధికారులు మరియు సొసైటీ సభ్యులు కూడా పాల్గొన్నారు

# నికార్సైన జర్నలిజమే సమాజానికి అవసరం

**నిజాం దొరల పాలిట నిప్పుకణం షోయబ్ ఉల్లాఖాన్**

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**

**టిడబ్ల్యూజెఎఫ్ జర్నలిస్టు సంఘం నాయకులతో మాట్లాడిన ఎమ్మెల్యే..**

**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్ :** తన అక్షర పోరాటంతో నిజాం దొరలపాలిట నిప్పుకణంగా మారి జర్నలిస్టుల గౌరవాన్ని పెంచిన మహోన్నత వ్యక్తి షోయబ్ ఉల్లా ఖాన్ అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కొనియాడారు. షోయబ్ ఉల్లా ఖాన్ 77వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన శుక్రవారం పట్టణంలో జరిగిన ఒక కార్యక్రమం సందర్భంగా టీ డబ్ల్యూ నాయకులతో కలసి షోయబుల్లా ఖాన్ వర్ధంతి సందర్భంగా ఆయన సేవలను స్మరించుకున్నారు. మీడియా ప్రతినిధులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ నిజాం రాష్ట్రాన్ని భారత యూనియన్ లో విలీనం చేసేందుకు ఆయన చేసిన పోరాటం మరపురానిదని అన్నారు. అదేవిధంగా నిజాం పాలనలో జరిగిన అన్యాయాలను, అకృత్యాలను ధైర్యంగా ఎదిరించి పోరాడాడని కొనియాడారు. చివరికి రజాకారుల చేతిలో తన ప్రాణాలను పోగొట్టుకున్న త్యాగశీలిగని ప్రశంసించారు. నేటి సమాజంలో వార్తల ద్వారా చైతన్యం తీసుకురావాలనుకుంటున్న జర్నలిస్టులు ఇలాంటి మహనీయులను ఆదర్శంగా తీసుకొని ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఆయన ఆదర్శ మార్గంలో నడిచి మంచి పేరు తెచ్చుకోవాలని అన్నారు. నికార్సైన జర్నలిజమే సమాజానికి అవసరం ఉందన్నారు. వాస్తవాలను ఎప్పటికప్పుడు ప్రతిబింబించాలని వాస్తవాలు రాసినప్పుడు కొందరికి బాధ కలగవచ్చని కానీ అది తాత్కాలికమే అన్నారు. వాస్తవాలు తెలిస్తే సరిదిద్దుకునే అవకాశం ఉంటుందని, వాస్తవాలు రాస్తే కక్షలకు దిగడం సరికాదన్నారు. షాద్ నగర్ లో ప్రస్తుతం మీడియాపరంగా మంచి




వాతావరణం నెలకొందని పేర్కొన్నారు. కాంగ్రెస్ గిరిజన రాష్ట్ర కోఆర్డినేటర్ పీ రఘునాయక్ మాట్లాడుతూ.. నమ్మిన సిద్ధాంతం కోసం ప్రాణాన్ని సైతం లెకచేయకుండా జర్నలిజానికి అంకితమైన షోయబుల్లాఖాన్ పోరాట పటిమ నేటి తరం జర్నలిస్టులకు స్ఫూర్తిదాయకమని రఘు కొనియాడారు. నిజాం నావాబు ప్రజాకంటక పనులను వార్తల రూపంలో లోకానికి చాటిచెప్పిన షోయబుల్లాఖాన్ తన ప్రాంత విముక్తి కోసం కంకణబద్ధుడై పనిచేశారని, అందుకే తెలంగాణ సమాజం ఆయనను నిరంతరం గర్తుచేసుకుంటూనే ఉంటుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యే ఆధ్వర్యంలో శ్రేయబుల్లా ఖాన్ సేవలు స్మరించుకున్నారు. కాంగ్రెస్ పార్టీ తరపున నివాళి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, టిడబ్ల్యుజేఎఫ్ నాయకులు జర్నలిస్టులు లట్టుపల్లి మోహన్ రెడ్డి, కేపీ, లక్కాకుల రమేష్ కుమార్, రంగనాథ్, సంజీవ్ కుమార్, సురేష్, రాఘవేందర్ గౌడ్, రాకేష్, నరసింహారెడ్డి, నరేష్, బూర్గుల రమేష్ సాయినాథ్ రెడ్డి, రవితేజ, జగన్, బాలు, దర్శనం శంకర్, నరేందర్ , అప్సర్ ఏ6, కాంగ్రెస్ నాయకులు తాండ్ర విశాల, శ్రవణ్ రెడ్డి, వెంకటరామ్ రెడ్డి, రఘునాయక్, చెంది తిరుపతిరెడ్డి, అగ్గనూర్ బస్వం, మహమ్మద్ ఇబ్రహీ, రాయికల్ శ్రీనివాస్, సయ్యద్ ఖదీర్, లింగారెడ్డిగూడెం అశోక్, తదితరులు పాల్గొన్నారు..

# మార్వాడి వ్యాపారాలపై నియంత్రణ చట్టం చేయాలి

**ఉపాధి కోల్పోతున్న చేతి వృత్తులను కాపాడాలి**

**గజ్వేల్ లో బంద్ విజయవంతం**

**సామాన్యుడి అస్త్రం గజ్వేల్ :** మార్వాడి గో బ్యాక్ నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఉద్యమంలో భాగంగా ఈరోజు ఓయూ జేఏసీ తెలంగాణ బందుకు ఇచ్చిన పిలుపు మేరకు గజ్వేల్ లో వృత్తిదారుల సంఘాలు దళిత సంఘాల ఆధ్వర్యంలో బంద్ విజయవంతం జరిగింది ఈ సందర్భంగా సంఘాల నాయకులు దళిత రత్న వాడు గ్రహీత పొన్నల కుమార్ డి బిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఏగొండ స్వామి స్వర్ణకారుల సంఘం అధ్యక్షులు బాలచారి మనుమయ సంఘం అధ్యక్షులు గడియారం వెంకట చారి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మార్వాడీలు చేస్తున్న దోపిడి మూలంగా తెలంగాణ సొమ్ము అంత గుజరాత్ మహారాష్ట్ర ఇతర రాష్ట్రాలకు కొల్లగొట్టుక పోతున్నారని అన్నారు ఇది ఒకటే కాదు రాష్ట్రంలో చేతి వృత్తుల మీద ఆధారపడి బతుకుతున్నటువంటి బీసీలు ఎస్సీలు వారి యొక్క ఉపాధిని కోల్పోయారని అన్నారు వారి కుటుంబాలు అప్పుల బాధలతో రోడ్డున పడే పరిస్థితి వచ్చింది అన్నారు మార్వాడీలు నకిలీ వస్తువులను అమ్ముతూ తెలంగాణ ప్రజల సొమ్మును దోచుకుంటున్నారని వాపోయారు మార్వాడి గో బ్యాక్ ఉద్యమం మార్వాడీల వ్యాపార మాఫియాకు వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమమే తప్ప ఇది ఎవరిని కించపరిచేది కాదని స్పష్టం చేశారు ఇక్కడ వనరులను వాడుకుంటూ వారి షాపులలో ఇక్కడ ఉద్యోగాలు ఇవ్వకుండా తెలంగాణ అణగారిన వర్గాల పొట్ట కొడుతున్నారని అన్నారు స్వర్ణకారులు ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా వాళ్ల ఉనికిని కోల్పోయే ప్రమాదం జరుగుతుందన్నారు విశ్వకర్మలు వాళ్ళ ఉపాధిని కూడా కోల్పోతున్నారని అన్నారు వైశ్యులు పట్టణాలలో చిన్న చిన్న కోట్లు పెట్టుకొని నడిపించుకుంటున్నటువంటి వైశ్యుల బతుకు మీద మార్వాడి లు మట్టి కొడుతున్నారని అన్నారు పద్మశాలి బట్టల వర్తక వ్యాపారులకు కూడా ఇదే




పరిస్థితి వచ్చింది అన్నారు మార్వాడీలు తెలంగాణలో ఉన్న ప్రతి పల్లెకు విస్తరిస్తూ తెలంగాణ అణగారిన వర్గాల వృత్తుల మీద ఆధారపడి బతుకుతున్న వారి పొట్ట మీద కొడుతున్నారని అన్నారు చిన్న చిన్న మొబైల్ షాపులు నడుపుకునేటటువంటి తెలంగాణ బిడ్డల భవిష్యత్తు కూడా ప్రశ్నార్థకంగా మారింది అన్నారు ఇలా మొదలుకొని బ్యాంగిల్ స్టోర్స్ ఇతర అన్ని వ్యాపారంలోకి వచ్చి తెలంగాణను మార్వాడీలు దోసుకుపోతున్నారని అన్నారు తెలంగాణ ఉద్యమం ఉద్యోగాలు నిధులు నీళ్లు నియామకాలు అనేటటువంటి అంశం పైన పోరాడి తెలంగాణ ఏ విధంగా అయితే సాధించాము తెలంగాణలో ఉన్నటువంటి సబ్బండ వర్గాలను కలుపుకొని భవిష్యత్తులో తెలంగాణ ఉనికి ప్రమాదం అయినటువంటి మార్వాడీలను వెల్లగొట్టే వరకు ఈ ఉద్యమం కొనసాగుతుందని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మార్వాడి వ్యాపార నియంత్రణ చట్టం చేయాలి మార్వాడి షాప్ లలో స్థానికులకు ఉద్యోగాలు కల్పించాలి వాళ్ళు చేస్తున్నటువంటి వ్యాపార పత్రాల పైన తెలుగు ఇంగ్లీష్ రాసే విధంగా ప్రామాణికంగా నియంత్రణ చేయాలని భవిష్యత్తులో తెలంగాణ చేతి వృత్తిదారులను కాపాడుకోవడం కోసం సప్పండ వర్గాలను ఏకం చేసి పోరాటం చేస్తామని హెచ్చరించారు రాష్ట్ర బందులో భాగంగా అర్ధరాత్రి అరెస్టు చేసినటువంటి తెలంగాణ ఉద్యమకారులను వెంటనే విడిచి పెట్టాలని లేనిపక్షంలో ఉద్యమకారులను కాపాడుకోవడానికి రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం ఉదృతం చేస్తామని హెచ్చరించారు శుక్రవారం జరిగిన బంద్ సహకరించిన గజ్వేల్ పట్టణ షాపుల యజమానుల అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలిపారుఈ కార్యక్రమంలో స్వర్ణకారుల సంఘం ప్రధాన కార్యదర్శి అనంతజు ఆంజనేయులు మాజీ అధ్యక్షులు మురళి చారి మాజీ వార్డ్ మెంబర్ రమేష్ చారి మాజీ కౌన్సిలర్ రామచంద్ర చారి మనమయ సంఘం ప్రధాన కార్యదర్శి ముత్యాల విఠలాచారి కోశాధికారి అరుణోజి లక్ష్మీ నరసింహ చారి మొబైల్ షాప్స్ సంఘం అధ్యక్షులు శివ బ్యాంగిల్ స్టోర్ అధ్యక్షులు పన్నీర్ నందన్ ఇతర షాపుల యజమాన్యులు వైశ్యులు దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## జానపద కళలను పరిరక్షించాలి




**సామాన్యుడి అస్త్రం జనగామ:** జానపద కళలు, సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించాల్సిన అవసరం ఉందని జనగామ జిల్లా కవులు కళాకారుల ఐక్యవేదిక అధ్యక్షులు జి.కృష్ణ అన్నారు శుక్రవారం జనగామ గణేష్ వాడలో జరిగిన ప్రపంచ జానపద దినోత్సవం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అభినందన కల్చరల్ సోసైటీ అధ్యక్షులు అయిలా సోమనర్సింహచారి కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ జాతికి జీవనాళికైనా జానపద కళ కాపాడుకోవాలని, మరుగున పడుతున్న కళలను కళారూపాలను వెలికి తీసి భద్రపరిచి ఈనాటి తరానికి అందించాల్సిన బాధ్యత ప్రభుత్వం పైనా ఉందని అన్నారు. జానపద కళలు జాతి సంపదగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెట్లోజు సోమేశ్వరా, చారి,లగిశెట్టి ప్రభాకర్, పొట్టబత్తిని భాస్కర్, డాక్టర్ వేముల సదానందం,చిలుమోజు సాయికిరణ్, గడ్డం మనోజ్ కుమార్ గౌడ్, తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్, రంగరాజు ప్రసాద్,గొలుసుల ఎల్లయ్య, అంబాల శ్రీనివాస్ గౌడ్, గొలుసుల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.


## మళ్ళీ మొదలైన అర్ధరాత్రి దందాలు

**. . . ముందు తాళాలు ... వెనుక దందాలు**

**. . . అర్ధరాత్రి అందుబాటులో మద్యం, బిర్యానీ**

**. . . ఆరు పోలీస్ స్టేషన్ల పరిధిలో ఇవే దందాలు**





**సామాన్యుడి అస్త్రం నిజామాబాద్:** నిజామాబాద్ జిల్లా కేంద్రంలో అర్ధరాత్రులు యదేచ్ఛగా దందాలు కొనసాగుతున్నాయి. ఈ యేడాది మార్చి మాసంలో కొత్తగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన సాయిచైతన్య రాత్రి దందాలపై కొరడా ఝుళిపించారు. రాత్రి పూట దందాలు నిర్వహించిన వారిపై పీటీ కేసులతో పాటు బైండోవర్లు చేశారు. దానితో నగరంలో 10 గంటల తర్వాత మద్యం దుకాణాలు మూతపడితే 11 తర్వాత హోటళ్ళను మూసివేశారు. గత కొన్ని రోజుల క్రితం పండుగల పర్వదినాల పేరిట నగరంలో మళ్ళీ రాత్రి దందాలు షురూ అయ్యాయి. కేవలం నెల రోజులకే అనుమతులు తీసుకున్న వ్యాపారులు మళ్ళీ యధావిధిగా రాత్రిపూట మొదలుపెట్టి తెల్లార్లు మద్యం మొదలుకుని బిర్యానీలు అమ్ముతున్న పట్టించుకునే వారే కరువయ్యారు. నగరంలోని 1వ టౌన్ పరిధిలో గాంధీచౌక్ లోని ప్రముఖ హోటల్ లో తెల్లార్లు బిర్యానీ అమ్ముతున్నారు. పవన్ టాకీస్ చౌరస్తాలోని ఇరానీ ఫేమస్ హోటల్ లో వెనుక డోర్ నుంచి బిర్యానీ అమ్మకాలు యధావిధిగా కొనసాగుతున్నాయి. నగరంలోని 4వ టౌన్ పరిధిలోని అర్ధరాత్రి 1 గంట వరకు మండీలలో బిర్యానీలు వండివార్పుతున్నారు. ఇదే ప్రాంతంలో వినాయక్ నగర్ తెలంగాణ తల్లి విగ్రహం చౌరస్తాలో మద్యాన్ని ఇంటి వద్దనే డోర్ డెలివరి చేస్తున్నారు. 6వ టౌన్ పరిధిలోని డెయిరీ ఫాం చౌరస్తాలో రాత్రి 11 కు మొదలుకుని ఉదయం 6 గంటల వరకు బిర్యానీ అమ్ముతున్నారు. పక్కనే బెల్టు షాప్ ద్వారా దానికి మద్యం కూడా ఆఫర్ లాగా రాత్రి నుంచి తెల్లారు వరకు విక్రయిస్తున్నారు. రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బైపాస్ రోడ్డు లో అర్ధరాత్రి వరకు పెద్ద నక్షత్రాల హోటల్ లో మద్యం అమ్మకాలతో పాటు బిర్యానీ ఆర్డర్లను తీసుకుని సప్లయ్ చేస్తున్నారు. అదే ప్రాంతంలో హోటల్ ముందు చాయి విక్రయాలు జరుగుతుండడంతో యూత్ కు హోటల్ అడ్డాగా మారింది. అయితే చాలు ఆ హోటల్ వద్ద కనీసం 20నుంచి 50మంది వరకు యువకులు ఉంటారు. అయితే అక్కడికి వచ్చిన పోలీసు వాహనాలు మాత్రం వారిని వారించకపోవడం విశేషం. పోలీస్ వాహనాలు 100మీటర్ల దూరం నుంచి తమ సైరన్ ను మోగించడంతో చాయ్ దుకాణ నిర్వాహకులు అలర్ట్ అయి విక్రయలు నిలిపివేసి దూరంగా నిలబడుతున్నారు. ఆ ప్రాంతంలో రెండు పెట్రోలింగ్ వాహనాలు తిరుగుతున్నప్పటికీ యువకులు అక్కడే ఉండడం పట్ల పలు అనుమానాలకు తావిస్తోంది. ఆ హోటల్ నిర్వాహకుడు పోలీసులను మేనేజ్ చేస్తున్నాడనే ధైర్యంతోనే అక్కడ యువకులు అర్ధరాత్రులు వస్తున్నారని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. ఇక పాన్ షాప్ నిర్వాహకులు రాత్రి 11గంటల తర్వాత ఓ పెద్ద బ్యాగు నిండా పాన్ లు ఉంచుకొని యదేచ్ఛగా విక్రయాలు జరుగుతుండడం సినిమా లోని సీన్ లను తలపిస్తుంది. పాన్ షాప్ కు 11 మీటర్ల దూరంలోనే పాన్ షాప్ నిర్వాహకులు కాలేజీ యువకుడులా బ్యాగు వేసుకుని అక్కడికి వచ్చిన యువకులకు పాన్ లు అందించడం విశేషం. ఇదంతా నగరంలోని ప్రధాన ప్రాంతాల్లో విక్రయాలు జరుపుతుండడం విశేషం. మొన్నటి వరకు దుకాణ యాజమాన్యాలపై పోలీసులు కేసులు నమోదు చేసి,జరిమానాలు, జైలుకు పంపించడంతో వెనక్కి తగ్గినట్లే తగ్గినా మళ్ళీ విక్రయాలు జరుపుతున్నారు. కొన్ని నెలల క్రితం నగరంలోని మైనార్టీ ప్రాంతంలో రాత్రి చాయ్ హోటల్ వద్ద ఘర్షణ జరిగి పలువురు గాయపడిన విషయం తెలిసిందే. ఇప్పటికైనా పోలీస్ కమిషనర్ ఆంక్షలను కఠినంగా అమలు చేయాలని నగర ప్రజలు కోరుతున్నారు.

# అవినీతికి వ్యతిరేకంగా ఎన్డీఏ ప్రభుత్వం చట్టం తయారు

**గయా :** అవినీతికి వ్యతిరేకంగా ఎన్డీఏ ప్రభుత్వం చట్టాన్ని తయారు చేసిందని, ఆ చట్ట పరిధిలోకి ప్రధానమంత్రి కూడా వస్తారని ప్రదాన మంత్రి నరేంద్ర మోడీ అన్నారు. బీహార్‌లోని గయాలో జరిగిన బహిరంగ సభలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. అక్కడ ఆయన మాట్లాడుతూ.. జైలు నుంచి ఎందుకు ప్రభుత్వాన్ని నడపాలి అని ఆయన ప్రశ్నించారు. జైలు పాలైన పీఎం, సీఎం, మంత్రులెవరైనా.. తమ పదువులు కోల్పోయే రీతిలో ఆ రాజ్యాంగ సవరణ బిల్లును ఉద్దేశిస్తూ మోదీ వ్యాఖ్యలు చేశారు. ఒకవేళ ప్రభుత్వ ఉద్యోగిని 50 గంటల పాటు జైలులో వేస్తే, అప్పుడు ఆ వ్యక్తి తన ఉద్యోగాన్ని కోల్పోతున్నాడని, అతను డ్రైవర్ అయినా, క్లర్క్ అయినా, ప్యూన్ అయినా .. జాబ్ పోతోందన్నారు. కానీ సీఎం, మంత్రులు.. జైలులోనే ఉంటూ ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారని ఆయన అన్నారు. గతంలో కొందరు జైలు నుంచే ఫైళ్లపై సంతకాలు చేసేవారని, జైలు నుంచే ప్రభుత్వ ఆదేశాలు ఇచ్చేవారన్నారు. ఒకవేళ ప్రజానేతకు అటువంటి వ్యక్తిత్వం ఉంటే, అప్పుడు మనం అవినీతిని ఎలా ఎదుర్కొంటామని ప్రధాని ప్రశ్నించారు. అవినీతికి వ్యతిరేకంగా ఎన్డీఏ ప్రభుత్వం చట్టాన్ని తయారు చేసిందన్నారు. ఆ చట్ట పరిధిలోకి



ప్రధానమంత్రి కూడా వస్తారని మోదీ అన్నారు. ఒకవేళ ఆ చట్టం ఆమోదం పొందితే, అప్పుడు జైలులో ఉన్న ప్రధాని అయినా, సీఎం అయినా.. 31వ రోజు తన పదవిని కోల్పోవాల్సి వస్తుందన్నారు. ప్రధానమంత్రి ఆవాస యోజన పథకం కింద కట్టిన ఇండ్లకు ఇవాళ గృహ ప్రవేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గయాలో జరిగిన కార్యక్రమంలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. గ్రామీణ పథకం కింద 12 వేల మంది లబ్ధిదారులు, అర్బన్ పథకం కింద 4వేల మంది లబ్ధిదారులు ఉన్నారు. వారిని ఉద్దేశించి మోదీ మాట్లాడుతూ.. బీహార్‌ను కీర్తించారు. చాణక్యుడు, చంద్రగుప్తుడు.. ఏలిన ప్రదేశం ఇది అన్నారు. అన్ని సమయాల్లోనూ దేశానికి వెన్నుముకగా బీహార్ నిలిచిందన్నారు. ఇక్కడ తీసుకున్న దీక్షలు ఈ దేశాన్ని బలోపేతం చేశాయన్నారు. వృధా కాలేదన్నారు. పెహల్గామ్ ఉగ్రదాడి జరిగిన సమయంలో ఉగ్రవాదులను అణిచివేస్తామని ఇక్కడ నుంచే పేర్కొన్నట్లు చెప్పారు. ఆ శపథం తీరిందని, ప్రపంచం కూడా ప్రత్యక్షంగా చూసిందన్నారు. ఆర్జేడీ పాలన సమయంలో గయాజీ లాంటి పట్టణాలు చీకట్లోకి వెళ్లినట్లు మోదీ ఆరోపించారు. ఎన్నో తరాల ఇక్కడ నుంచి వలస వెళ్లినట్లు చెప్పారు. బీహారీ ప్రజలను ఆర్జేడీ కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తోందన్నారు. రాష్ట్ర ప్రజల జీవితాలు, బాధలు, గౌరవమర్యాదల గురించి విపక్షాలు ఆలోచించడం లేదన్నారు. బీహారీ యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు ఎన్డీఏ సర్కారు తీవ్రంగా ప్రయత్నిస్తోందని, స్థానిక యువత ఇక్కడే తమ పేరెంట్స్‌తో ఉండేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ఇటీవల పార్లమెంట్‌లో ప్రభుత్వం బిల్లును ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే.

# ‘స్థానిక’ ఎన్నికలకు ఎలా వెళ్లాలి?

-మొదటిపేజీ తరువాయి

ఈ నేపథ్యంలో సాయంత్రం 5 గంటలకు గాంధీభవన్‌లో జరగనున్న ఈ కీలక సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ విషయంలో పార్టీపరంగా ఎలా ముందుకు వెళ్లాలన్న దానిపై నిర్ణయం తీసుకొని తమ వైఖరిని అధికారికంగా ప్రకటించనుంది. ఈ సమావేశంలో రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌లతోపాటు రాష్ట్ర మంత్రులు, రాజకీయ వ్యవహారాలు, సలహా కమిటీ సభ్యులు హాజరుకానున్నారు.

**ఎజెండా ఇదే....!**

గాంధీభవన్ వర్గాల ద్వారా తెలిసిన సమాచారం ప్రకారం ఐదారు కీలకాంశాలపై రాష్ట్ర కాంగ్రెస్ ముఖ్య నేతలు చర్చించనున్నారు. స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించే విషయంలో హైకోర్టు తీర్పు నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యల గురించి నిర్ణయం తీసుకోనున్నారు. దీనికి ముడిపడి ఉన్న బీసీల రిజర్వేషన్లను అమలు చేసే విషయంలో పార్టీ ఎలాంటి వైఖరి తీసుకోవాలన్న దానిపై కూడా నేతలు చర్చించనున్నారు. అయితే, బీసీలకు రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీ వెనక్కి తగ్గేది లేదని, చట్టపరంగా కల్పించలేని పక్షంలో పార్టీపరంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చే అంశంపై నిర్ణయం తీసుకునే అవకాశాలున్నాయి. బీసీ రిజర్వేషన్ల విషయంలో తమ చిత్తశుద్ధిని ప్రజలకు వివరించడంతోపాటు ప్రతిపక్ష పార్టీలైన బీఆర్ఎస్, బీజేపీలు అనుసరిస్తున్న ద్వంద్వ, అస్పష్ట వైఖరిని ప్రజల్లోకి తీసుకెళ్లేలా మరోమారు అసెంబ్లీని




సమావేశపర్చాలని ప్రభుత్వాన్ని కోరే అంశాన్ని కూడా చర్చించనున్నారు. అయితే, ఈ విషయంలో పీఏసీలోని అందరి సభ్యుల అభిప్రాయాలను తీసుకొని, మెజారిటీ సభ్యుల అభిప్రాయం మేరకు పార్టీ పరంగా నిర్ణయం తీసుకోవాలని ఇప్పటికే టీపీసీసీ నిర్ణయించింది. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక, ఏఐసీసీ పిలుపు మేరకు ఓటు చోరీ అంశంలో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లే వ్యూహాలు, పార్టీ సంస్థాగత బలోపేతం, పెండింగ్‌లో ఉన్న గ్రామ, మండల, జిల్లా పార్టీ కమిటీల నియామకం, రాష్ట్రంలో యూరియా కొరత, ప్రతిపక్ష పార్టీల వైఖరి తదితర అంశాలపై కూడా సమావేశంలో చర్చ జరగనుందని సమాచారం.

# చోద్యం చూస్తున్నారా?

బీహార్ ఓటర్ల తొలగింపు వ్యవహారంలో రాజకీయ పార్టీలపై సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. రాజకీయ పార్టీలు.. ముఖ్యంగా ప్రతిపక్షాలు ఈ అంశంపై ప్రజల తరపున స్పందించడంలో ఘోరంగా విఫలమయ్యాయని కోర్టు అభిప్రాయపడింది. బీహార్‌లో 65 లక్షల మంది ఓటర్ల పేర్లు జాబితా నుంచి తొలగించబడిన అంశంపై శుక్రవారం సుప్రీం కోర్టు విచారణ జరిపింది. తాజాగా కేంద్ర ఎన్నికల సంఘం ఈ అంశంపై కోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది. అందులో.. ఎన్నికల సంఘం బీహార్‌లో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను చేపట్టింది. ఇందులో 65 లక్షల మంది ఓటర్ల పేర్లు ముసాయిదా జాబితా నుంచి తొలగించబడ్డాయి. ఈ అంశంపై ప్రజల్లో తీవ్ర విమర్శలు ఉన్నప్పటికీ, ఏ ప్రధాన రాజకీయ పార్టీ కూడా అభ్యంతరాలుగానీ, ఫిర్యాదు గానీ చేయలేదు అని ఈసీ పేర్కొంది.

ఈ క్రమంలో పార్టీల నిష్క్రియతపై సర్వోన్నత న్యాయస్థానం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. “మీరు ఏమి చేస్తున్నారు?.. చోద్యం చూస్తున్నారా? అంటూ రాజకీయ పార్టీలను, ప్రత్యేకించి విపక్షాలను ప్రశ్నించింది. ప్రజల హక్కులను కాపాడే బాధ్యత రాజకీయ పార్టీలదేనని.. కానీ ప్రతిస్పందించడంలో వాళ్లు విఫలమయ్యారు వ్యాఖ్యానించింది. బూత్ స్థాయి ఏజెంట్లు నియమించిన తర్వాత కూడా రాజకీయ పార్టీలు ప్రజలకు సహాయం చేయడంలో విఫలమయ్యాయి. అసలు రాజకీయ నాయకులు ప్రజలకు ఎందుకు దూరంగా ఉన్నారు? అని నిలదీసింది. ఈ కేసులో 12 ప్రధాన రాజకీయ పార్టీలను ఇంప్లీడ్(పక్షాలుగా చేరుస్తూ) చేస్తూ.. పార్టీలు తమ కార్యకర్తలకు ఓటర్ల ఫిర్యాదులు నమోదు చేయడంలో సహాయం చేయాలని.. %జుజ×% సూచించిన 11 పత్రాలు లేదంటే ఆధార్ కార్డు ఆధారంగా ఫిర్యాదు చేయాలని ఆదేశాలు జారీ చేసింది.

బీహార్‌లో 65 లక్షల ఓటర్ల తొలగింపుపై ఈసీ అఫిడవిట్‌లో పేర్కొన్న విషయాలు.. ఆగస్టు 1న విడుదలైన ముసాయిదా ఓటర్ల జాబితాలో చేర్చబడని 65 లక్షల మంది ఓటర్ల వివరాలు రాష్ట్రంలోని 38 జిల్లాల ఎన్నికల అధికారుల వెబ్‌సైట్లలో ప్రచురించాం మరణాలు, ఇతర ప్రాంతాలకు వలస, డూప్లికేట్ నమోదు కారణాలతో తొలగింపు ప్రక్రియ కొనసాగింది భౌతిక ప్రతులను పంచాయతీ భవనాలు, బ్లాక్ డెవలప్‌మెంట్ కార్యాలయాలు, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ప్రదర్శించబడ్డాయి. ప్రచారం కోసం పత్రికలు, రేడియో, టీవీ, సోషల్ మీడియా ద్వారా ప్రకటనలు విడుదల చేశాం. ఈ చర్యలు ఆగస్టు 14న సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు చేపట్టబడ్డాయి

**బిహార్‌లో ఓటర్ల జాబితా సమగ్ర సవరణపై సుప్రీంకోర్టు విచారణ**

బీహార్‌లో ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో 65 లక్షల మంది ఓటర్ల పేర్లు ముసాయిదా ఓటర్ల జాబితా నుంచి తొలగించబడ్డాయి. ఎందుకు తొలగించారో.. ప్రజలకు తెలుసుకునే హక్కు ఉంది. ఓటర్ల విశ్వాసాన్ని పొందాలంటే పూర్తి పారదర్శకత అవసరం. తొలగించిన ఓటర్ల బూత్‌వారీగా జాబితా.. తొలగింపు కారణాలతో సహా.. జిల్లా స్థాయిలో పంచాయతీ కార్యాలయాల్లో అలాగే ఆధికారిక వెబ్‌సైట్లలో అందుబాటులో ఉంచాలని ఆదేశించింది. అదే సమయంలో.. ఆధార్ కార్డును గుర్తింపు పత్రంగా ఉపయోగించవచ్చు అని కోర్టు గత ఆదేశాల్లో స్పష్టం చేసింది.

## ఇది కదా నాయకత్వం అంటే..
## ఇది కదా ముందు చూపు అంటే..!!

**హైదరాబాద్ :** కేసీఆర్ హయాంలో ఏనాడూ కూడా రైతులు ఎరువుల కోసం రోడ్డెక్కలేదు. ధర్నా చేయలేదు. కానీ కాంగ్రెస్ పాలనలో మాత్రం అన్నదాతలు అరిగోస పడుతున్నారు. ఎరువుల కోసం రైతులు రోడ్డెక్కి ధర్నాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఒక్క యూరియా బస్తా కోసం వ్యవసాయ సహకార సంఘాల కార్యాలయాల వద్ద బారులు తీరుతున్నారు అన్నదాతలు. ఈ పరిస్థితులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందిస్తూ.. కేసీఆర్ పాలనను గుర్తు చేశారు. ఇది కదా నాయకత్వం అంటే.. ఇది కదా ముందు చూపు అంటే అని కేటీఆర్ పేర్కొంటూ.. కేసీఆర్ హయాంలో రైతులకు జరిగిన మేలును వివరించారు. నాడు సీఎం కేసీఆర్ సారథ్యంలో.. యూరియాను టైంకు తెప్పించడానికి ముందస్తుగా ఎన్నో ప్రణాళికలు చేసేవారు. అడుగడుగునా కసరత్తులు నిర్వహించి తెప్పించారు. వ్యవసాయ అధికారులతో కేసీఆర్ వరుస సమీక్షలు నిర్వహించేవారు. కేంద్రానికి సీజన్‌కు ముందే లెక్కలతో సహా వినతులు ఇచ్చేవారు. ఏపీలోని నౌకాశ్రయాలకు మన ఆఫీసర్లను పంపి ఆదేశాలు ఇప్పించేవారు. దక్షిణమధ్య రైల్వే అధికారులకు స్వయంగా కేసీఆర్ ఫోన్లు చేసేవారు. 25 స్పెషల్ గూడ్స్ రైళ్ల ఏర్పాటుకు ప్రత్యేకంగా విజ్ఞప్తులు చేసేవారు. పక్కరాష్ట్రం రవాణా శాఖ మంత్రితో నేరుగా సంప్రదింపులు, ఏకంగా 4 వేల లారీలను రంగంలోకి దించేలా సన్నాహాలు చేసేవారు. పోర్టుల నుంచి నేరుగా మండలాలకు తరలించే వ్యూహాలు, ప్రతి రైతుకు సమయానికి యూరియా అందేలా చర్యలు తీసుకున్నారు. నేరుగా గ్రామాల్లోనే సరఫరా చేసేలా పకడ్బందీ ఏర్పాట్లు, తెలంగాణలో ఏ ప్రాంతంలోనూ కొరత రాకుండా జాగ్రత్తలు తీసుకునేవారు అని కేటీఆర్ పేర్కొన్నారు. ఇది కదా వ్యవస్థను నడిపించే విధానం.. ఇది కదా రైతును రాజును చేసే సంకల్పం అని కేటీఆర్ స్పష్టం చేశారు. చిల్లర రాజకీయాలు తప్ప.. పరిపాలన తెలియని అసమర్థులు.. రాజ్యమేలడం వల్లే రైతులకు ఈ కష్టాలు.. కన్నీళ్లు మిగిలాయన్నారు. ఓవైపు బూతులు తప్ప చేతలు రాని ఢిల్లీ పార్టీల నాయకులకు.. మరోవైపు “వందేళ్ల విజన్‌కు నిలువెత్తు రూపమైన కేసీఆర్‌కు..” ఉన్న స్పష్టమైన తేడా ఇది అని నాలుగుకోట్ల తెలంగాణ సమాజానికి అర్థమైపోయింది..!! రైతును అరిగోస పెడుతున్న వాళ్ల పతనం ప్రారంభమైంది..!! అని కేటీఆర్ పేర్కొన్నారు. జై కిసాన్.. జై కేసీఆర్ అని కేటీఆర్ నినదించారు.

## ఏజెన్సీ ప్రాంతంలో ఇందిరామ్మ ఇళ్ల పంపిణీలో ఆదివాసిలకు అన్యాయం

**కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆదివాసీ చట్టలకు విరుద్ధంగా గిరిజనేతరులకు ఇల్లు ఇవ్వడం సరికాదు**

**మండల అధ్యక్షుడు సోలం హరి శంకర్**



**సామాన్యుడి అస్త్రం మణుగూరు :** ఆదివాసీ సంక్షేమ పరిషత్ సంఘం ది. 22-08-2025 నాడు మణుగూరు మండల పరిధిలోని తీర్లపురం గ్రామంలో గ్రామ పంచాయతీ దగ్గర జరిగిన సమావేశంలో మండల అధ్యక్షుడు సోలం హరిశంకర్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతమైన మణుగూరు మండలంలో ఇందిరామ్మ ఇళ్ల పంపిణీ విషయంలో అర్హులు అయినా ఆదివాసీలకు తీవ్రమైన అన్యాయం జరిగింది. ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీలకు రాజ్యాంగం బద్ధమైన ప్రత్యేక హక్కులు, చట్టాలు, 1/70 చట్టం, పిసా చట్టం (1976) వంటివి కలిపించబడ్డాయి. ఈ చట్టాల ప్రకారం ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీ లకు ప్రభుత్వం పథకాలలో అధిక ప్రధాన్యత ఇవ్వాలి. కానీ నేడు తెలంగాణా ప్రభుత్వం ఆదివాసీ చట్టాలను, హక్కులు ను పట్టించుకోకుండా, చట్టలకు విరుద్ధంగా జి. ఓ. నెంబర్ 33 పేరుతో ఇందిరామ్మ ఇల్లు కమిటీలను తీసుకోని వచ్చి ఈ కమిటీల ద్వారా ఇందిరామ్మ ఇళ్ల లబ్ధిదారులు ఎంపిక చేసారు. కానీ ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీలు నివసిస్తున్న గ్రామాలలో ప్రాంతాలలో పిసా చట్టం ప్రకారం పిసా గ్రామ సభలు ద్వారా ప్రభుత్వం పథకాలు ఎంపిక జరగాలి. కానీ నేడు ఈ చట్టాలను తుంగలో తొక్కి ఆదివాసీ చట్టలకు విరుద్ధంగా, అనర్హులు అయిన గిరిజననేతర కులాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం ఆదివాసీ చట్టాలకు విరుద్ధం. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో కూడా డబుల్ బెడ్ రూమ్ పంపిన విషయంలో ఆదివాసీలకు అన్యాయం జరగడంతో, ఆదివాసీ సంక్షేమ పరిషత్ సంఘం రాష్ట్ర నాయకులు గౌరవ తెలంగాణా హై కోర్ట్ ను ఆశ్రహించడం జరిగింది. (కేసు నం. 272 2020). ఆనాడు హైకోర్టు వారు తగిన విచారణ జరిపి ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీ లకు మాత్రమే డబుల్ బెడు రూమ్ ఇల్లు ఇవ్వాలి అని ఆదివాసీలకు న్యాయం చేకూరే విధంగా తీర్పు ఇవ్వడం జరిగింది. మళ్ళీ నేడు కూడా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆదివాసీ చట్టాలను పట్టించుకోకుండా అనర్హులు అయిన గిరిజనేతరులకు ఇందిరామ్మ ఇల్లు ఇవ్వడం సరికాదు. ఇప్పుడు కూడా మా సంఘం ఏజెన్సీ ప్రాంతంలో అర్హులు అయినా ఆదివాసీలకు ఇల్లు మంజూరు చెయ్యాలి అని హైకోర్టు ను ఆశ్రహించి ఇందిరామ్మ ఇళ్ల పై కేసు వెయ్యడం జరిగింది. అనర్హులు అయిన గిరిజనేతరులకు ఇళ్లను రద్దు చేసి అర్హులు ఉన్నా ఆదివాసీలకు ఇళ్లను కేటాయించాలి అని మా సంఘం ద్వారా ప్రభుత్వంను డీమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మడి రమేష్, తీర్లపురం గ్రామ అధ్యక్షులు తాటి నవీన్, సోలం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వామపక్ష దిగ్గజం సురవరం అస్తమయం

వామపక్ష దిగ్గజం, సీపీఐ సీనియర్ నేత, ఆ పార్టీ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి (83) కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన, హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి తుదిశ్వాస విడిచారు. ఆయన మరణంతో కమ్యూనిస్టు ఉద్యమంలో ఓ శకం ముగిసినట్లయింది. సురవరం సుధాకర్ రెడ్డి 1942 మార్చి 25న హైదరాబాద్‌లో జన్మించారు. కర్నూల్‌లోని మున్సిపల్ హైస్కూల్, కోల్స్ మెమోరియల్ హైస్కూల్‌లో విద్యాభ్యాసం చేసి, 1964లో కర్నూల్‌లో బీఏ (హిస్టరీ) చదివి, 1967లో హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీ లా కాలేజీ నుంచి ఎల్ఎల్‌బీ పట్టా పొందారు. 15 ఏళ్ల వయసులోనే కర్నూల్‌లోని తన స్కూల్‌లో బ్లాక్‌బోర్డులు, చాక్‌పీసులు, పుస్తకాల కోసం ఆందోళనలో కీలక పాత్ర పోషించారు. సుధాకర్ రెడ్డి 1971లో సీపీఐ జాతీయ కౌన్సిల్‌లో చేరారు. 1998లో నల్గొండ నియోజకవర్గం నుంచి లోక్‌సభ సభ్యుడిగా ఎన్నికై, 2004లో రెండోసారి గెలుపొందారు. 2004లో ఆయన లేబర్‌పై పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్‌గా పనిచేశారు. 2012 నుంచి 2019 వరకు సీపీఐ జనరల్ సెక్రటరీగా బాధ్యతలు నిర్వర్తించారు. రైతుల సమస్యలు, కార్మికుల హక్కులు, ప్రజా సమస్యలపై అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారు. 2000లో ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ ధరల పెంపును వ్యతిరేకిస్తూ జరిగిన ఆందోళనల్లో కీలకంగా వ్యవహరించారు. ఆయన మరణంపై సీపీఐ నాయకులు, వివిధ రాజకీయ పార్టీల నేతలు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. సుధాకర్ రెడ్డి మరణంతో కమ్యూనిస్ట్ ఉద్యమం ఒక సీనియర్ నాయకుడిని కోల్పోయిందని సీపీఐ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు పలువురు నాయకులు సానుభూతి తెలిపారు.

## కొత్త సారథి ఎంపిక ప్రక్రియలో జాప్యం

-మొదటిపేజీ తరువాయి

కనిపిస్తున్నాయి. అనూహ్యంగా తెరపైకి వచ్చిన ఉపరాష్ట్రపతి ఎన్నిక దీనిక ఒక కారణం. గత నెలలో జగదీప్ ధన్‌ఖడ్ ఆకస్మిక రాజీనామాతో ఈ ఎన్నిక అనివార్యమైంది. సెప్టెంబర్ 9న జరగనున్న ఈ పోలింగ్‌లో తమ అభ్యర్థి, మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవడంపై పార్టీ ప్రస్తుతం దృష్టి సారించింది. మరో కారణం, గుజరాత్, ఉత్తర ప్రదేశ్, కర్ణాటక వంటి కీలక రాష్ట్రాలకు పార్టీ అధ్యక్షుల ఎన్నిక ప్రక్రియ ఇంకా పూర్తి కాకపోవడం. హర్యానా, ఢిల్లీ, జార?ండ్, పంజాబ్, మణిపూర్ రాష్ట్రాల్లోనూ ఈ ప్రక్రియ కొనసాగుతోంది. పార్టీ రాజ్యాంగం ప్రకారం, మొత్తం 36 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల్లో కనీసం 19 చోట్ల అధ్యక్షుల ఎన్నిక పూర్తయ్యాకే జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకోవాలి. ఇప్పటికే 28 రాష్ట్రాల్లో ఈ ప్రక్రియ ముగిసినా, మిగిలిన రాష్ట్రాల్లో పూర్తిచేయడంపై అధిష్ఠానం దృష్టి పెట్టింది. ప్రస్తుత అధ్యక్షుడు జేపీ నడ్డా 2020 జనవరిలో బాధ్యతలు చేపట్టారు. ఆయన మూడేళ్ల పదవీకాలం ముగిసిన తర్వాత, 2024 లోక్‌సభ ఎన్నికలు, సంస్థాగత పునర్వ్యవస్థీకరణ కారణంగా ఇప్పటికే రెండుసార్లు ఆయన పదవీకాలాన్ని పొడిగించారు. ఇదిలా ఉండగా, పార్టీలో కిందిస్థాయి కార్యకర్తలకు ప్రాధాన్యం ఇచ్చేందుకు బీజేపీ కొత్త నిబంధనలు తీసుకొచ్చింది. మండల అధ్యక్ష పదవులకు 40 ఏళ్లలోపు వారికే అవకాశం కల్పిస్తూ యువతకు పెద్దపీట వేస్తోంది. అలాగే, జిల్లా, రాష్ట్ర అధ్యక్షులు కావాలంటే కనీసం పదేళ్లపాటు పార్టీలో క్రియాశీల సభ్యులుగా ఉండాలని నిబంధన విధించింది. ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికి కీలక పదవులు దక్కుతున్నాయనే అసంతృప్తిని చల్లార్చేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

## ఈ నెల 25న తెలంగాణ మంత్రివర్గ సమావేశం..

-మొదటిపేజీ తరువాయి

రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ అనుసరించాల్సిన వ్యూహం ఖరారు కానుంది. రాష్ట్రపతి వద్ద తేలకపోతే పార్టీ పరంగా బీసీలకు 42 శాతం సీట్లు కేటాయించాలని నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. సోమవారం జరగనున్న మంత్రివర్గ సమావేశంలో పాత రిజర్వేషన్ల ప్రకారం ఎన్నికలకు వెళ్లాలని నిర్ణయం తీసుకుని రాష్ట్ర ఎన్నికల సంఘానికి సిఫార్సు చేసే అవకాశం ఉంది.

## చిరు-బాబీ మరో సినిమా..

# అఫీషియల్ పోస్టర్ రిలీజ్



‘భోళా శంకర్’ వచ్చి రెండేళ్లు దాటిపోయింది. ఆ సినిమా ఫలితం వల్ల ఆలోచనలో పడిపోయిన చిరంజీవి రూట్ మార్చారు. ‘విశ్వంభర’ మొదలుపెట్టారు. అయితే ఇది భారీ బడ్జెట్ చిత్రం కావడంతో లేట్ అవుతూ వస్తోంది. మరోవైపు అనిల్ రావిపూడి దర్శకత్వంలోనూ ఓ చిత్రం చేస్తున్నారు. దీనికి ‘మన శంకర వరప్రసాద్ గారు’ అనే టైటిల్ ఫిక్స్ చేశారు. అలానే శ్రీకాంత్ ఓదెలతోనూ ఓ మూవీ కమిట్ అయ్యారు. ఇప్పుడు మరో ప్రాజెక్ట్ కన్ఫర్మ్ చేశారు. ఈ మేరకు అధికారిక ప్రకటన వచ్చింది. రెండో ఇన్నింగ్స్‌లో చిరు సినిమాలు చేస్తున్నారు గానీ సరైన ఫలితాలు రావట్లేదు. ఈ క్రమంలోనే వచ్చి మంచి కమర్షియల్ హిట్ అయిన సినిమా ‘వాల్తేరు వీరయ్య’. ఈ చిత్రానికి బాబీ దర్శకుడు. ఇప్పుడు మరోసారి చిరుని డైరెక్ట్ చేసే ఛాన్స్ బాబీ అందుకున్నాడు. యష్ ‘టాక్సిక్’, దళపతి విజయ్ ‘జననాయగన్’ చిత్రాల్ని నిర్మిస్తున్న కెవిఎన్ ప్రొడక్షన్.. చిరు-బాబీ కొత్త చిత్రాన్ని తెరకెక్కిస్తోంది. ‘మెగా 158’ పేరుని ఈ ప్రాజెక్టుకి వర్కింగ్ టైటిల్‌గా నిర్ణయించారు. నెత్తురు-గొడ్డలిని పోస్టర్‌లో చూపించారు. చూస్తుంటే ఇది యాక్షన్ మూవీలా అనిపిస్తుంది. మరి షూటింగ్ ఎప్పుడు మొదలుపెడతారు. హీరోయిన్, సంగీత దర్శకుడు ఎవరనేది త్వరలో వెల్లడిస్తారేమో?

# విద్యాబాలన్‌పై అలాంటి ముద్ర.. అదెంతవరకు న్యాయం?



“సినిమా అంటే ఒక సెలబ్రేషన్. కమర్షియాలిటీ కూడా. అయితే ఈ తరహా చిత్రాలతో పాటు ఒక్కొక్కసారి మనల్ని ఆలోచింపజేసే ‘పరదా’లాంటి చిత్రాలు కూడా రావాలి. ‘పరదా’ చాలా కొత్త కథ. నిజాయితీగా చెప్పే ప్రయత్నం చేశాం. ప్రేక్షకులు మా సినిమాను ఆదరిస్తారనే నమ్మకం ఉంది. ఫ్యామిలీస్‌తో కలిసి చూడాల్సిన సినిమా ఇది” అని హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ అన్నారు. అనుపమ పరమేశ్వరన్ కథానాయికగా, సంగీత, దర్శన, రాజేంద్రప్రసాద్, రాగ్ మయూర్ ఇతర కీలక పాత్రల్లో నటించిన చిత్రం ‘పరదా’. ‘ది ఫ్యామిలీ మ్యాన్’ సిరీస్ మేకర్స్ రాజ్ అండ్ డీకే సపోర్ట్‌తో ‘సినిమా బండి’ ఫేమ్ ప్రవీణ్ కాండ్రేగుల దర్శకత్వంలో శ్రీనివాసులు పీవీ, శ్రీధర్ మక్కువతో కలిసి విజయ్ డొంకాడ నిర్మించిన ఈ చిత్రం నేడు (శుక్రవారం) విడుదలవుతోంది. ఈ సందర్భంగా గురువారం విలేకరుల సమావేశంలో అనుపమా పరమేశ్వరన్ చెప్పిన సంగతులు.

**కనెక్ట్ అయ్యా..**

‘పరదా’లాంటి కథలు తెలుగులోనే కాదు... భారతీయ సినిమాలోనూ చాలా అరుదు. ఈ తరహా ఫ్రెష్ కాన్సెప్ట్‌తో కూడిన కథ నా దగ్గరకు రాలేదు. అందుకే దర్శకుడు ప్రవీణ్ కథ చెప్పినప్పుడు ఎమోషనల్‌గా కనెక్ట్ అయ్యాను. ఒక అమ్మాయి మాత్రమే దాన్ని అర్థం చేసుకోగలదు. ‘పరదా’ ఒక బోల్డ్ అటెంప్ట్. ఈ సినిమా చూస్తున్నప్పుడు ఎవరైనా ఒక్క సెకండ్ ఆలోచించగలిగినా అది సక్సెస్‌గా భావిస్తాను.

# పరువాలతో కైపెక్కిస్తున్న ప్రియాంక జవాల్కర్



# ‘వార్ 2’ చూడలేదు.. ‘కూలీ’కి వెళ్దామంటే ఓకే చెప్పాను



నారా రోహిత్ హీరోగా నటించిన ‘సుందరకాండ’ చిత్రం ఆగస్టు 27న రిలీజ్ కానుంది. ఈ క్రమంలో తన మూవీ ప్రమోషన్స్ కోసం ఆయన పలు ఇంటర్వ్యూలు ఇస్తున్నారు. కూలీ, వార్2 సినిమాలు చూశారా..? ఎలా ఉన్నాయంటూ ఆయన్ను ప్రశ్నించారు. ఈ సందర్భంలో రోహిత్ చేసిన వ్యాఖ్యలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఎన్టీఆర్ సినిమా విడుదలైతే తప్పకుండా తన కుటుంబ సభ్యులతో పాటు టీడీపీ అభిమానులు చూస్తారు. అయితే, కొంత కాలంగా తారక్‌ను నందమూరి, నారా ఫ్యామిలీలు దూరంగానే ఉంచుతూ వస్తున్నాయి. వార్ 2 మూవీ విడుదల సమయంలో తారక్‌పై టీడీపీ ఎమ్మెల్యేనే భూతులతో విరుచుకుపడ్డాడు. అయితే, తాజాగా ఒక ఇంటర్వ్యూలో వార్2 సినిమా చూశారా అని ‘నారా రోహిత్’ని ప్రశ్నించారు. అందుకు ఆయన ఇలా సమాధానం ఇచ్చారు. ‘వార్ 2 సినిమా చూడలేదు. మా గ్యాంగ్ అంతా కూలీ సినిమా చూద్దాం అన్నారు. అప్పుడు నేనూ కూడా ‘కూలీ’ కోసమే వెళ్లాను. సినిమా అక్కడక్కడ నచ్చింది. ఓవరాల్‌గా పర్వాలేదు. వార్2 చూడలేదు. కానీ, సమయం దొరికితే తప్పకుండా చూస్తాను.’ అని అన్నారు. అయితే, ఇక్కడ నారా రోహిత్‌ను నెటిజన్లు తప్పుబడుతున్నారు. మొదట కుటుంబ సభ్యుల సినిమాకు ప్రాధాన్యత ఇవ్వాలి కదా అంటూ ప్రశ్నిస్తున్నారు. తారక్‌తో తనకు మంచి స్నేహం ఉందని నారా రోహిత్ అన్నారు. ఎక్కడైనా తాము ఎదురైతే మంచిగానే మాట్లాడాతుమాన్నారు. కానీ, పెద్దగా ఫోన్స్‌లలో మాట్లాడుకోవడం వంటివి మాత్రం లేవన్నారు.

PRINTED AND PUBLISHED BY PANUTULA PRIYANKA, ON BEHALF OF PANUTULA PRIYANKA, PRINTED AT M/S.PARAHUSHAR PRINTING PUBLICATION, 1-4-36, SRINAGAR COLONY, MAHABUBABAD, WARANGAL TELANGANA -506101.AND PUBLISHED AT #H.NO.12-155, RAVINDER REDDY COMPLEX, NEAR HANUMANTEMPLE, IDA BOLLARAM MUNICIPALITY, JINNARAM MANDAL, SANGAREDDY DIST - 502325, TELANGANA STATE. EDITOR: PANUTULA PRIYANKA. RNI NO: TGTEL/25/A1872, Email: mathrubhoomiceo@gmail.com, Phone: 9182698313.